నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి..
ప్రకాశం
బాపట్ల
బుధవారం 5 నవంబరు 2025
పేజీలు 8



- గ్రానైట్ కటింగ్, పాలిషింగ్ పరిశ్రమలకు అండగా ప్రభుత్వం
- సీనరేజి చెల్లింపు విషయంలో సానుకూల నిర్ణయం తీసుకుంటాం
- ప్రభుత్వానికి పరిశ్రమలకు నష్టం లేకుండా చర్యలు
- కమిటీ ఏర్పాటు, వారం రోజుల్లో నివేదికలివ్వండి
- రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశం
- ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల పరిశ్రమల అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం

# మీకు నష్టం రానివ్వం

సూర్యప్రతినిధి, ఒంగోలు

గ్రానైట్ కటింగ్ అండ్ పాలిషింగ్ పరిశ్రమలకు ప్రభుత్వం అండగా ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు. మంగళవారం సచివాలయంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివ రావు, బి.ఎన్.విజయ్‌కుమార్‌తో ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని గ్రానైట్ కటింగ్ అండ్ పాలిషింగ్ యూనిట్ల అసోసియేషన్ ప్రతినిధులు సమావేశమయ్యారు.



పరిశ్రమలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రులకు వివరించారు. అన్ని గ్రేడ్‌ల ముడి సరుకుకు కూడా ఒకే విధంగా సీనరేజి చెల్లించడం ఆర్థికంగా ఇబ్బంది కలుగుతోందని, ఆ సమస్యను పరిష్కరించాలని యూనియన్ నేతలు విన్నవించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వానికి, కటింగ్ యూనిట్స్ నిర్వాహకులకు ఎలాంటి నష్టం లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. సమ్మె కారణంగా ఫ్యాక్టరీలపై ఆధారపడిన కార్మికులు అవస్థలు పడతారని, తక్షణమే సమ్మె విరమించి పనులు ప్రారంభించాలని గ్రానైట్ కటింగ్ అండ్ పాలిషింగ్ యూనిట్ యజమానులకు సూచించారు. ఫ్యాక్టరీలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారం లక్ష్యంగా మైనింగ్ జేడీ, జిల్లా డీఎంజీవో, సీనరేజి వసూలు సంస్థ ప్రతినిధి,

మిగతా 6లో








## అవులమంద ప్రభుత్వ బీడులో హెచ్చరిక బోర్డు ఏర్పాటు

గ్రామ పెద్దల వినతితో స్పందించిన కలెక్టర్, గొట్టిపాటి లక్ష్మి
కలెక్టర్ ఆదేశాలతో పరిశీలించిన తహసీల్దార్ రజినీకుమారి

సూర్యప్రతినిధి, ఒంగోలు

కురిచేడు మండలం అవులమంద పంచాయతీ కొత్తూరులో పశువుల గ్రాసం కోసం కేటాయించిన ప్రభుత్వ బీడు భూములు ఆక్రమణ ముప్పులో ఉన్నాయని, పది రోజులుగా కొందరు వ్యక్తులు దున్నేస్తుండటంతో గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పశువులు ఈ భూములపైనే ఆధారపడి జీవిస్తుండటంతో ఇదిలాగే కొనసాగితే పశువులకు గడ్డి దొరకదని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబుకు విన్నవించారు. ఈ నేపథ్యంలో దర్శి టిడిపి ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మీ, కలెక్టర్ పి.రాజాబాబుల ఆదేశాలతో తహసీల్దార్ రజినీకుమారి ప్రభుత్వ బీడును మంగళవారం పరిశీలించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూమిని ఆక్రమణకు పాల్పడితే క్షమించేది లేదని హెచ్చరించారు. అందుకు వినియోగిస్తున్న వాహనాలను కూడా సీజ్ చేస్తామని స్పష్టం చేశారు.




## ప్రైవేటు బస్సుల్లో విస్తృతంగా తనిఖీలు

ఒకేసారి అయిదు ప్రాంతాల్లో నిర్వహణ
ఎంవిఐ, పోలీసుల సంయుక్త పరిశీలన
ప్రయాణీకుల భద్రత లక్ష్యంగా డ్రైవర్లకు పలు సూచనలు
బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ వెల్లడి

# ఉద్యోగాల పేరుతో మోసం

మాజీ మంత్రి విడదల రజినీకి చిక్కులు - పల్నాడు ఎస్పీకి బాధితుల ఫిర్యాదు

సూర్యప్రతినిధి, ఒంగోలు

2022 మంత్రిగా పని చేసిన విడదల రజిని హామీ మేరకే ఆమె పీఏలు శ్రీకాంత్, రామకృష్ణ, అనుచరుడు శ్రీగణేష్‌కు డబ్బు ఇచ్చినట్లు ప్రకాశం జిల్లా దోర్నాలకు చెందిన బాధిత విద్యార్థి కృష్ణ మీడియాకు తెలిపారు. వైసీపీ ఫైర్ బ్రాండ్, మాజీ మంత్రి విడదల రజిని మరో వివాదంలో చిక్కుకున్నారు. అధికారంలో ఉండగా, పలువురు నుంచి వసూళ్లకు పాల్పడినట్లు ఇప్పటికే ఆరోపణలు ఎదుర్కొంటున్న రజినీ ఇప్పుడు ఉద్యోగాల కుంభకోణంలో చిక్కుకున్నారు. వైసీపీ అధికారంలో ఉండగా, ఆమె అనుచరులు పల్నాడు, ప్రకాశం జిల్లాల్లోని పలువురి నుంచి ఉద్యోగాల పేరుతో



డబ్బు వసూలు చేశారని, ఉద్యోగాలు ఇవ్వకపోగా చంపేస్తామని బెదిరిస్తున్నారని బాధితులు సోమవారం పల్నాడు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బాధితుల కథనం ప్రకారం వైసీపీ ప్రభుత్వంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా విడదల రజిని పనిచేసిన సమయంలో ఆమె అనుచరులైన బత్తుల శ్రీగణేష్, ఆయన సోదరుడు కుమారస్వామి, మాజీ మంత్రి పీఏలు మానుకొండ శ్రీకాంత్, దొడ్డా రామకృష్ణా కలిసి ముఠాగా ఏర్పడి ఉద్యోగాలిస్తామని డబ్బులు వసూలు చేసినట్లు చిలకలూరిపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిన్నతోపాటు పలువురు విద్యార్థులు, వైసీపీ నేతలు పల్నాడు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. సుమారు 15 మంది నుంచి రూ.5 కోట్లు వసూలు చేశారని, ఉద్యోగాలు ఇవ్వకపోగా, తమను తిరిగి చంపేస్తామని బెదిరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 2022 మంత్రిగా పనిచేసిన విడదల రజిని హామీ మేరకే తాము ఆమె

మిగతా 8లో



## గ్రామాల్లో డిజిటల్ లావాదేవీలను వినియోగించుకోవాలి

క్యూఆర్ కోడ్ పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: గ్రామాల్లో ఇంటి పన్నులను డిజిటల్ లావాదేవీల రూపంలో చెల్లించే సదుపాయాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ పి.రాజాబాబు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన క్యూఆర్ కోడ్ పోస్టరును మంగళవారం ప్రకాశం భవనంలోని తన చాంబర్లో ఆవిష్కరించారు. ఇంటి పన్ను చెల్లింపు విధానంలో పారదర్శకత, వేగం, కచ్చితత్వాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చిందన్నారు. స్థానిక సంస్థల్లో పారదర్శకతను పెంచేందుకు అమలు చేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ఆర్‌బిఐ నిబంధనలు అతిక్రమిస్తే రికవరీ ఏజెంట్లపై చర్యలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం డివిజన్‌లోని ప్రతి కంపెనీ, బ్యాంకుల, తదితర రికవరీ ఏజెంట్లకు పోలీసులు ఇటీవల హెచ్చరికలు జారీ చేసిన విషయం తాజా వార్తల్లో వచ్చిందని, అయితే మంగళవారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పి నాగరాజు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ విడుదల చేసిన ఆదేశాలకు అనుగుణంగా వెల్లడించారు.పోలీస్ ఆదేశాల వివరాలురికవరీ ఏజెంట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనలను తప్పకుండా పాటించాలి.రుణ వసూళ్ల సమయంలో



ఖాతాదారులను భౌతికంగా లేదా మౌఖికంగా బెదిరించడం, వేధించడం, ఎవరిదైనా గోప్యత ఉల్లంఘించడం వంటి చర్యలు తీసుకునే ఏజెంట్లపై చట్టపరమైన చర్యలు చేపడతామని పోలీసు శాఖ హెచ్చరిక చేసింది, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూల్స్ వివరాలురికవరీ ఏజెంట్లు ఉదయం 8 గంటల ముందు, సాయంత్రం 7 గంటల తరువాత కాల్ చేయడం నిషిద్ధం.రుణ వసూలు సమయంలో శిక్షణ పొందిన వ్యక్తులు మాత్రమే మెచ్చుకోగలిగే తీరు పాటించాలి. ఎవ్వరిపైనైనా బెదిరింపులు, వేధింపులు, అసభ్యంగా ప్రవర్తించడం ఆర్బీఐ కఠిన నిబంధనలకు విరుద్ధం. పోలీసుల హెచ్చరికల్లో ముఖ్యాంశాలు ఆర్బీఐ నిబంధనలు అమలు చేయని ఏజెంట్లు, బ్యాంకులపై చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ ఆదేశించినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. రుణ గ్రహీతలను లైంగికంగా, శారీరకంగా బెదిరించడం ద్వారా వసూలు చేయడానికి ప్రయత్నించే ఏజెంట్లను నిరోధించేందుకు డ్రైవ్ నిర్వహిస్తున్నారు.



## స్వామి,అమ్మవార్లకు బంగారు,వెండి ఆభరణాలు బహుకరణ

కొల్లూరు, మేజర్‌న్యూస్: అనంత భోగేశ్వర స్వామి,పార్వతీ అమ్మవార్లకు దాతలు బంగారు,వెండి ఆభరణాలు బహుకరించారు.కొల్లూరులో ఈనాడు రెస్టారెంట్ యజమాని యరగళ్ళ పోతురాజు దంపతులు స్వామి వారికి రూ.40 వేలు విలువ కలిగిన వెండి మారేడు దళాలు, పార్వతీ అమ్మవారికి 9 గ్రాముల బంగారు గాజులు,వెండి పట్టీలు,రూ.60 వేలు విలువ కలిగిన ఆభరణాలను అర్చకులు కొమ్మూరి వెంకట శివప్రసాద్,గాడేపల్లి శివశర్మలకు అందజేశారు.ఈ సందర్భంగా ఆభరణాలకు విశేష పూజలు నిర్వహించి, స్వామి అమ్మవార్లకు అర్చకులు అలంకరించారు.



## రాష్ట్రస్థాయి పోటీలకు సహస్ర ఎంపిక

కర్లపాలెం, మేజర్ న్యూస్.కర్లపాలెం మండలం పెదగొల్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9 వ తరగతి విద్యార్థి పేర్లి సహస్ర రాజ్యాంగ దినోత్సవంను పురస్కరించుకుని నియోజకవర్గ స్థాయిలో జరిగిన వక్తృత్వ పోటీ లలో ద్వితీయ స్థానం పొంది, రాష్ట్ర స్థాయి మాక్ అసెంబ్లీ కి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయిని ప్రత్తిపాటి సుభాషిణి తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి నంబూరి విజయశ్రీ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలలో సహస్ర మంచి ప్రతిభ కనబరిచి రాణించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సోషల్ టీచర్ దత్, ఉపాధ్యాయులు నాగరాజు, శ్రీనివాస్, హేమలత, బాపూజీ, వెంకటేష్, మల్లికార్జున రెడ్డి మొదలైన వారు పాల్గొన్నారు. విద్యార్థిని విజయం పట్ల తల్లిదండ్రులు, ఎస్ ఎం సి ఛైర్మన్ సుస్మిత ,సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.



## మోటర్ల ద్వారా వర్షపునీరు తొలగింపు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం గ్రామ పంచాయతీ మెంతా తుపాను ధాటికి గృహాలలోకి చేరిన వర్షపునీరు ను తొలగిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ నక్కా లలిత కుమారి తెలిపారు. కర్లపాలెం పంచాయతీ దండుబాటలో గృహాల మధ్య నిలచిన వర్షపునీరు,బాలబడి వద్ద నిలచిన నీరును గ్రామ సర్పంచ్ నక్కా లలిత కుమారి ఆదేశాలతో మోటర్ల సహాయంతో తొలగిస్తున్నామని కార్యదర్శి సునీత తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆలయానికి రూ.1,01,116లు విరాళం

పెద్ద దోర్నాల, మేజర్ న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాలలోని ప్రేమ సాయి మందిరం వెనకాల నిర్మాణంలో ఉన్న ప్రసాద ఆలయానికి ఒక లక్షావెయ్యి నూటపదహార్లు విరాళంను దాతలు అందచేశారు. ఈ సందర్భంగా ఏరువా మల్లికార్జున రెడ్డి, వారి ధర్మపత్ని ఏరువా భువనేశ్వరి దంపతులు, యడవల్లి గ్రామ సర్పంచ్ ఆలయ కమిటీ వారు వారికి అభినందనలు తెలిపారు.



## చెకుముకి టాలెంట్ టెస్టులో భార్గవి ప్రథమం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండల కేంద్రంలోని ఎంవీరాజు పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళ వారం జరిగిన చెకుముకి టాలెంట్ టెస్ట్ లో శ్రీ భార్గవి హైస్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. మండల స్థాయిలో జరిగిన ఈ పోటీలలో అత్యంత ప్రతిభను కనబరిచిన శ్రీ భార్గవి హై స్కూల్ విద్యార్థులు శవనం వెంకట స్వాతి రావి ఉష షేక్ ముసిమిల్ లకు జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ సభ్యులు నామ కళాధర్ మెరిట్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా కళాధర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత 35 సంవత్సరాల నుండి జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో చెకుముకి టాలెంట్లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈరోజు మండల స్థాయిలో ఎంపికైన శ్రీ భార్గవి హై స్కూల్, విద్యార్థులు



నవంబర్ 23న జరిగే జిల్లాస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని జిల్లా జిల్లా స్థాయి పోటీలకు కర్లపాలెం మండలం నుండి ఎంపికైన శ్రీ భార్గవి హై స్కూల్ విద్యార్థులను పాఠశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ పేరాల వెంకట సురేష్, ప్రిన్సిపాల్ లక్ష్మి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వేణు, లక్ష్మీప్రసన్న సత్య శ్రీ,,దివ్య,సునీత పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

## కరాటే పోటీల్లో విజేతలైన ఇంటర్నేషనల్ స్కూల్ బృందం

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ఇటీవల విజయవాడలో నిర్వహించిన 24వ జాతీయ కరాటే పోటీల్లో మండలంలోని బూతుమల్లి గ్రామంలో ఉన్న మోర్తన్ రిచ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభతో మొదటి మూడు స్థానాలను కైవసం చేసుకున్నారు.కటాస్ విభాగంలో జరిగిన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులలో పాఠశాలకు చెందిన విద్యార్థులు భాను ప్రకాష్,రేవంతహ లు ప్రథమ స్థానం సాధించగా మణి శాంత్, అఖిల్,అక్షిత,లోహిత్ లు ద్వితీయ స్థానాన్ని సాధించారు. శరణదేవ్, మనోజ్, ధనుష్,రజిని, లోకేశ్వరి, మహీధర్, కార్తీక్, సన్నిలు తృతీయ స్థానం సాధించారు.ఈ సందర్భంగా మంగళ వారం పాఠశాలలో విద్యార్థుల అభినందన కార్యక్రమం నిర్వహించారు.ప్రిన్సిపల్ మృత్యుం జయ రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి హాజరైన



చైర్మన్ ఐజాక్ మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన విద్యార్థులను విద్యలోనే కాకుండా అనేక క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాల్లో శిక్షణ ఇచ్చి తీర్చిదిద్దుతున్నామని అన్నారు జాతీయ స్థాయిలో జరిగిన కరాటే పోటీలలో మొదటి మూడు స్థానాలను కైవసం చేసుకున్న విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు కార్యక్రమంలో కరాటే టీచర్ కిరణ్ రెడ్డి, పిఈటి గోపి,ఎం ఆత్రేయ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## చెకుముకి సైన్సు పరీక్షకు ఎంపికైన విద్యార్థులు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: జన విజ్ఞాన వేదిక తర్లుపాడు మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండల స్థాయి చెకుముకి సైన్స్ పరీక్ష మండలంలోని అన్ని హైస్కూలు విద్యార్థులకు నిర్వహిం చడం జరిగింది. ప్రథమస్థానం పొందిన చెన్నారెడ్డిపల్లి, విద్యార్థులు డిసెంబర్ నెలలో జిల్లా స్థాయిలో నిర్వహించే జిల్లా సైన్సు పరీక్షకు ఎంపికయ్యారని అధ్యక్షులు విప్లవకు మార్, కార్యదర్శి పి.కోటి మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్థానిక తర్లుపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యా యులు ముతోజు సుధాకర్, మాట్లాడుతూ విద్యా ర్థులకు సైన్స్ పట్ల ఎలాంటి అభిరుచి కలిగి ఉండాలి. అనంతరం నిర్వహించిన మండల స్థాయి, క్విజ్ పోటీలలో కూడా చెన్నారెడ్డి హైస్కూల్, విద్యా



ర్థులుసాయికుమార్ రెడ్డి, చెరుకుల దివ్య శ్రీ, గడ్డం గాయత్రిలు ప్రథమ స్థానం పొందారు. ద్వితీయస్థానం తర్లుపాడు హైస్కూల్ విద్యార్థులు, తృతీయస్థానం తాడి వారిపల్లె హైస్కూల్ విద్యార్థులు సాధించారు. గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్‌తో పాటు బహుమతి ప్రదానం చేయడం జరిగింది. కార్యక్రమంలో పలు హైస్కూల్, ఉపాధ్యాయులు ప్రదీప్ కుమార్, నాగేంద్ర, శ్రీనివాసులు, సంజీవ్ కుమార్, రమణ, వెంకటేశ్వర్రెడ్డి, శ్రీనివాసులు, హుస్సేనయ్య, అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.



## కార్తీకదీపం పుణ్యఫల ప్రదం


కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండల కమిటీ సమావేశం కన్యకా పరమేశ్వరి దేవస్థాన కళ్యాణ మండపంలో జరిగింది జిల్లా దర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్తీక మాసంలో దీపారాధనలు దీపోత్సవాలు నిర్వహించటం వలన పుణ్యం లభిస్తుందని దీపం జ్యోతి పరబ్రహ్మ స్వరూపం కావున అందరూ అన్ని దేవాలయాలలో దీపోత్సవాలు నిర్వహించాలని సూచించారు. ప్రపంచంలోని అన్ని ధర్మాలలో హిందూ ధర్మం శ్రేష్టమైనది అని అలాంటి ధర్మాన్ని మండల కమిటీ సభ్యులు హిందువుల లోకుల భేదాలు లేకుండా ఐక్యత సాధిస్తూ హిందూ ధర్మ రక్షణకు పాటుబడాలని పిలుపునిచ్చారు. నవంబర్ నెలలో ఐదవ తేదీ కార్తీక పౌర్ణమి సామూహిక హారతులు అన్ని దేవాలయాల్లో దీపోత్సవాలు నిర్వహించుకోవాలి అన్నారు 8 వ తేదీ రెండవ శనివారం సత్సంగం ,15 తేదీలలో ఏకాదశి నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో సమరసత సేవా ఫౌండేషన్ రేపల్లె సబ్ డివిజన్ ధర్మ విస్తారక్ చిట్టా రాముడు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## భారీ వాహనాల్లో తనిఖీ

మార్కాపురం, మేజర్‌న్యూస్ఫ జిల్లా ఎస్పీ ఆదేశాల మంగళవారం పట్టణ, రూరల్ పరిధిలో పలు ప్రాంతాలలో మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు, పట్టణ ఎస్సై సైదుబాబు, రూరల్ ఎస్సై అంకమ్మరావు తదితరులు పాల్గొని హెవీ వెహికల్ తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా వాహనాల పత్రాలను, లోడ్‌కు సంబంధించినటువంటి పత్రాలను డ్రైవర్ లైసెన్స్‌లను చెకింగ్ నిర్వహించారు.

## విద్యుత్తు సరఫరాలో అంతరాయం



నగరం, మేజర్ న్యూస్: నగరం 33/11కెవి సబ్ స్టేషన్ పరిధిలోని 11కెవి నగరం ఫీడర్ మరమ్మతులు కారణంగా రేపు అనగా బుధవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నగరం గ్రామ పంచాయితీలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు స్థానిక అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎండి నాగుల్‌మీరా తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నగరంతో పాటు బెల్లం వారిపాలెం, చల్లమ్మ అగ్రహారం, ఏలేటిపాలెం గ్రామాల్లో ఆక్వా సాగుచేస్తున్న చెరువులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు.

# బండ్లమూడి వివాదం రెండు కులాల మధ్య వివాదం కాదు

**కేవలం పొలం వద్ద, వ్యక్తుల మధ్య ఘర్షణ: పోలీసులు వెల్లడి**

**వదంతులు నమ్మొద్దని, గ్రామంలో పరిస్థితి పూర్తిగా సాధారణంగా ఉంది: పోలీసులు**



చీమకుర్తి, మేజర్‌న్యూస్: నవంబర్ 3వ తేదీకి ముందు చీమకుర్తి మండలంలోని బండ్లమూడి గ్రామానికి చెందిన సిరిగిరి సుబ్బారెడ్డి అనే వ్యక్తి గొర్రెలు అదే గ్రామానికి చెందిన ఎస్సీ మాదిగ వర్గానికి చెందిన కంట్లం యేసుదాసు సరుగుడు మొక్కల పొలంలోకి వెళ్లి మొక్కలను నాశనం చేశాయి. ఈ విషయంపై నవంబర్ 3వ తేదీ ఉదయం 7 గంటల సమయంలో యేసుదాసు తన భార్యతో కలిసి సిరిగిరి సుబ్బారెడ్డి ఇంటికి వెళ్లి ఈ విషయం గురించి అడగగా, అతను సరైన సమాధానం చెప్పలేదు. తరువాత అదే రోజు ఉదయం 10.30 గంటల సమయంలో యేసుదాసు, అతని బంధువులు బండ్లమూడి గ్రామ బస్‌స్టాండ్ కేంద్రానికి వెళ్లి రెడ్డి వర్గానికి చెందిన వ్యక్తులపై గొడవకు దిగారు. ఈ సందర్భంలో ఒబులరెడ్డి అనే వ్యక్తి రెండు వర్గాల మధ్య సమన్వయం చేయడానికి ప్రయత్నించగా, కంట్లం కోటయ్య ఓబులరెడ్డి పై కర్రతో దాడి చేశారు. దీంతో ఇరువర్గాలు ఒకరినొకరు చేతులు, కర్రలతో కొట్టుకోవడంతో ఇరువైపులా పలువురికి రక్త గాయాలు అయ్యాయి. సంఘటన స్థలం ఎస్సీ కాలనీ నుండి సుమారు 2 కిలోమీటర్ల దూరంలో ఉంది. గాయపడిన వారిని ఒంగోలు జీజీహెచ్ మరియు చీమకుర్తి సీహెచ్‌సీ ఆసుపత్రులకు తరలించారు. హాస్పిటల్ నుండి వచ్చిన స్టేట్మెంట్ ప్రకారం చీమకుర్తి పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులు నమోదు చేశారు.

చీమకుర్తి మండలం బండ్లమూడి గ్రామంలో జరిగిన గొడవ విషయమై పోలీసులు వివరాలు వెల్లడించారు. ఈ గొడవ గొర్రెల వివాదం దగ్గర మొదలైంది. ఇద్దరు వ్యక్తుల మధ్య వ్యక్తిగత కారణాలతో మాత్రమే జరిగిందని, లిరెండు కులాల మధ్య వివాదం కాదు..రెండు కేసులు విచారణలో ఉన్నవి. ప్రజలు ఎటువంటి వదంతులు లేదా తప్పుడు సమాచారాన్ని నమ్మరాదని, సామాజిక మాధ్యమాల్లో వస్తున్న ఫేక్ న్యూస్‌కి లోనుకావద్దని పోలీసులు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా సాధారణంగా ఉందని తెలిపారు..

### బండ్లమూడిలో పోలీసు టికెట్ ఏర్పాటు

చీమకుర్తి సీఐ ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేసి, గ్రామంలో శాంతి భద్రతలను కట్టుదిట్టం చేశామని, ఏవైనా సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా పహారా నిర్వహిస్తున్నారు. తప్పుదారి పట్టించే సమాచారం, వదంతులు లేదా కుల విభేదాలు రేకెత్తించే పోస్టులు సోషల్ మీడియాలో ప్రచారం చేసే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఒంగోలు డీఎస్పీ ఆర్. శ్రీనివాసరావు హెచ్చరించారు.

## డిఈవో ఆకస్మిక తనిఖీలు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: జిల్లావిద్యాశాఖ అధికారి ఆర్.కిరణ్ కుమార్ మంగళ వారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్న భోజనం పథకం జరుగుతున్న తీరును ప్రశంసిం చారు. అనంతరం 2026 మార్చి నెలలో జరగబోవు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల సన్నద్ధంలో భాగంగా స్థానికంగా ఉన్న నారాయణ హై స్కూలు, చీమకుర్తి హై స్కూలు, శ్రీచైతన్య హైస్కూలులను సందర్శించి పరీక్షల నిర్వహణకు అణువుగా ఉన్నాయా లేదా అని పరిశీలించడం జరిగింది, ఇందు వెంట ప్రకాశం జిల్లా డీసీఈబీ సెక్రెటరీ మర్రి శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారులు, డివిఎల్ నరసింహా రావు, కే.శివాజీ మండల కార్యాలయం సిబ్బంది కే.ప్రసాద్, డి మాలకొండయ్య, జి ప్రవీణ్ పాల్గొన్నారు.

## చెకుముకి మండల స్థాయి టాలెంట్ టెస్ట్




సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ స్థానిక జడ్పీ హైస్కూలులో మంగళవారం నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్‌కు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విభాగంలో 5 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, ప్రైవేట్ పాఠశాలల విభాగంలో 5 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో జడ్పీహెచ్ఎస్ చిలకపాడు విద్యార్థులు, ప్రైవేట్ పాఠశాలల విభాగంలో గంగవరం హనుమంతరావు స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు. ఈ పరీక్షలలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే చెకుముకి పరీక్షలకు అర్హత సాధించారు. గెలుపొందిన టీములకు స్థానిక హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం ప్రమోద బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు బి.రామాచారి, టి.సుబ్బారావు, సింగయ్య, జేవివి జిల్లా నాయకులు కోదాటి కోటేశ్వరరావు, ఎన్‌వి నరసింహం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి చదరంగం పోటీలకు దోర్నాల విద్యార్థి ఎంపిక



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానికప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న (అండర్ -17 కేటగిరీ) వి.నాగ వంశీ మాధవ్ (9వ తరగతి) ప్రకాశం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి చదరంగం పోటీల్లో పాల్గొని అద్భుతమైన ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించిరాష్ట్ర స్థాయి చదరంగం ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుల వారు పి.శ్యామ్‌ప్రసన్నతాంజలి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్స్ పి.రామా నాయక్, హెచ్.రామా నాయక్ తెలిపారు. ఈ నెల 7,8,9 తేదీలలో పార్వతీపురం మన్యం జిల్లా, జోగంపేట ఏపి.టి.డబ్ల్యు.ఆర్.ఎస్. స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ (బాయ్స్) నందు జరుగుచున్న రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలకు ఎంపికైన వంశీ మాధవ్ ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు వంశీ మాధవ్ ఎంపిక కావటం పట్ల పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

### సిఐటియు మహాసభల కరపత్రం ఆవిష్కరణ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్దదోర్నాలలో సెంటర్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) ఆధ్వ ర్యంలో ప్రచారం నిర్వహించారు. ప్రకాశం జిల్లా మహా సభలు ఈ నెల 8,9తేదీల్లో దర్శిలో జరుగుతున్నాయని మహాసభలను జయప్రదం చేయాలని మంగళవారం పెద్ద దోర్నాల మండలంలో ప్రచారం నిర్వహించడం జరిగింది. మహాసభలకు సంబంధించిన కరపత్రాన్ని స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ మాట్లాడుతూ ఈ సందర్భంగా 8 తేదీన ఉదయం 10 గంటలకు దర్శి పట్టణంలో మహా ప్రదర్శన అనంతరం బహిరంగ సభ జరుగుతుందని ఈ కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు, అంగన్వాడి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సుబ్బారావమ్మ, సిఐటియుర రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.ఉమామహేశ్వరరావు తదితరులు హాజరవుతున్నారని అన్నారు. సమస్యలపై జిల్లా మహాసభలలో చర్చించడం జరుగుతుందని అన్నారు. 8న జరుగు బహిరంగ సభకు దోర్నాల మండలంలోని కార్మిక ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగస్వామి, అరుణ్, కాశయ్య, బాబు, ఏసేబు, మరియదాసు ,అచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో జడ్పీ విద్యార్థుల ఎంపిక

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఒంగోలులో డాక్టర్ ఆనంద్ మినీ స్టేడి యం వేదికగా కబడ్డీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అండర్ 14 బాలుర సెలక్షన్స్ నిర్వహించడం జరిగింది. ఇందులో జిల్లాపరిషత్ బాలురు విద్యా ర్థులు ఆరుగురు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఎంపికైన విద్యార్థులు డేవిడ్, అభి, విష్ణువర్ధన్, నాగరాజు, జస్వంత్‌నాయక్, భానుతేజలను వీరికి శిక్షణఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు డి.శ్యామలదేవి, పి.దామోదర్‌రెడ్డి, కె.ఓబులేసులను పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు వై.సైమన్, స్టాఫ్ ట్రెజరర్ జి.యల్.రమేష్ తదితర ఉపాధ్యాయులు, సిబ్బంది, మార్కాపురం పుర ప్రజలు అభినందించారు. ఎంపికైనటువంటి విద్యార్థులు ఈనెల 7,8, 9 తేదీల్లో కర్నూలు జిల్లాలో జరుగు రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో ప్రకాశం జిల్లా జట్టు తరఫున ప్రాతినిధ్యం వహిస్తారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు.

### రాష్ట్రస్థాయి పోటీలకు చీమకుర్తి విద్యార్థి ఎంపిక



చీమకుర్తి, మేజర్‌న్యూస్: రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా జరిగిన నియోజకవర్గస్థాయి పోటీల్లో గెలుపొంది రాష్ట్రస్థాయికి వెళ్లినటువంటి తొమ్మిదవ తరగతి విద్యార్థి నడగల శ్రీనివాసును పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు ప్రధానోపాధ్యా యులు యన్. వి. యస్. కుమార్ అభినందనలు తెలియచేసారు.



## ఒంగోలు నగరపాలక సంస్థ

**నోటిఫికేషన్**

ఒంగోలు నగర పాలక సంస్థ ప్రజలకు తెలియజేయడం ఏమనగా, ఈ క్రింది కనబరచిన వివరముల మేరకు కర్నూల్ రోడ్డు నందు అద్దంకి బస్ స్టాండ్ నందలి పెట్రోల్ బంక్ నందు ప్రస్తుతం 71.8 అడుగుల వెడల్పు గల రోడ్డును ప్రతిపాదిత 100 అడుగుల వెడల్పు గల మాస్టర్ ప్లాన్ రోడ్డుగా వెడల్పు చేయుటకు స్థలం కోల్పోతున్నందున, సదరు స్థలముల యజమానులు పరి హారముగా టి.డి.ఆర్. బాండ్స్ జారీ చేయుటకు కమిషనర్, ఒంగోలు నగర సంస్థ వారికి అంగీకారం తెలుపుతూ లేఖలు సమర్పించియున్నారు.

| Sl. No. | Present Leagal Heairs | Near Door No. | T.S.No. | Extent of Land (Sq. Mts |
|---|---|---|---|---|
| 1. | చుండూరు శ్రీనివాసులు తండ్రి వెంకటాద్రి | 37-1-167 (64) | టి.యస్.నెం.: 2/సి 1, వార్డ్ నెం: 2, బ్లాక్ నెం: 1 | 160.16 Sq.mts. |

కావున పైన పేర్కొన్న స్థల యాజమాన్యం / హక్కులకు అంశమునకు సంబంధించి ఒంగోలు నగర పాలక సంస్థ ప్రజలకు ఏమైనా అభ్యంతరములు ఉన్నచో, ఈ కార్యాలయమునకు 7 రోజులలోపు కార్యాలయ పనివేళలలో స్వయముగా వచ్చి సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరడమైనది. ఎటువంటి అభ్యంతరములు రాని యెడల పై వాటిపై ఎటువంటి అభ్యంతరం లేదు అని భావించి సదరు యజమానులకు ఒంగోలు నగర పాలక సంస్థ ద్వారా టి.డి. ఆర్. బాండ్స్ జారీ చేయబడునని తెలియచేయడమైనది.

కమీషనర్
ఒంగోలు నగర పాలక సంస్థ

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యలు పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం కనిగిరి నియోజకవర్గంలో వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారి సమస్యలను తక్షణం పరిష్కరించాలని సూచించారు. పరిష్కరించగలిగే అర్జీలను ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలన్నారు. అలాగే, చేయలేని అర్జీల విషయంలో ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. మన ప్రాంతం క్షామపీడిత ప్రాంతమని వర్షాలు పడినప్పుడు వర్షపు నీరు వృథా కాకుండా ఉండేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. చెరువులపై సమగ్ర నివేదిక రూపొందించి, ఎక్కడా లీకేజీలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తుఫాన్ కారణంగా జరిగిన నష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఇరిగేషన్ డీఈ విజయభాస్కర్ రెడ్డి, పంచాయతీరాజ్ డీఈ శ్రీధర్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విశ్వనాథ్ రెడ్డి, విద్యుత్ ఈఈ ఉమాకాంత్, ఏడీఏ షేక్ జైనులాబ్దిన్, రెవెన్యూ, విద్యా శాఖ, హౌసింగ్, ఆర్టీసీ, ఎంపీడీవోలు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే కొండయ్య ప్రత్యేక పూజలు

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య మంగళవారం శ్రీ కాళహస్తీశ్వర స్వామిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. శ్రీకాళహస్తి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాహు కేతు పూజలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు. శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్యను, రాష్ట్ర టిడిపి నాయకులు గౌరీ అమర్నాథ్ నాథ్ ను,చీరాల నియోజవర్గ టిడిపి అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్ ను దేవస్థానం బోర్డు చైర్మన్ కమిటీ సభ్యులు శాలవాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థాన చైర్మన్ సాయి ప్రసాద్ మరియు శ్రీకాళహస్తి ధర్మకర్తల మండలి సభ్యులు కొమ్మనబోయిన రజిని మరియు డోలా దిలీప్ కన్నా టిడిపి శ్రీకాళహస్తి టౌన్ అధ్యక్షుడు ఢిల్లీ బాబు పాల్గొన్నారు.



## శతాబ్ది ఉత్సవాలకు విచ్చేసిన ఆధ్యాత్మికవేత్త గరికపాటి

బాపట్ల మేజర్‌న్యూస్: పట్టణం పరిధిలోని తూర్పు సత్రం ప్రాంగణంలో రెండో రోజు మంగళవారం గంగా పర్వత వర్ధని సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయం వారి శత జయంతి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రవచనంలో పాల్గొని ప్రసంగిస్తున్న శ్రీ గరికపాటి నరసింహారావు. ఆయనకు స్వాగతం పలికిన ఆలయ కమిటీ.



## సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: అధికారులు సమన్వయంతో గ్రామాలను అభివృద్ధి చేసి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య సూచించారు. ఈ సందర్భంగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తుఫాను ప్రభావంతో గ్రామాలలో పారిశుద్ధ్య లోపం తలెత్తకుండా చూడాలన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు మత్స్యకారులకు తుఫాను నిషేధ సమయంలో 50 కేజీల బియ్యం నిత్యవసర సరుకులు డీలర్ షాపుల్లో పంపిణీ చేస్తున్నారని ఆయన తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖ మండల అధికారులతో ఆ శాఖలో ఉన్న పనితీరును ప్రభుత్వ పథకాలను నాయకులకు తెలియజేశారు. అయితే విద్యుత్ శాఖలో సిబ్బంది నిర్లక్ష్యంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని ఎంపీటీసీలు సభలో లేవనెత్తారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయనిర్మల డిప్యూటీ ఎంపీడీవో కుమారస్వామి, వైస్ ఎంపీపీ తోటకూర సుబ్బారావు, ఆయాశాఖ అధికారులు కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# మెనూను తప్పనిసరిగా పాటించాలి





పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని మోట్ల మల్లికార్జునపురంలోని స్కూల్‌ని అకస్మక తనిఖీ నిర్వహించారు. గూడూరి ఎరిక్షన్ బాబు. పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. కొన్ని ప్రశ్నలు సంధించి విద్యార్థుల విద్యాసామర్థ్యాలను పరీక్షించారు. హాస్టల్లో తయారు చేసిన వంటకాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మెనూ ప్రకారం ప్రతి విద్యార్థికి నాణ్యమైన భోజనం అందించాలని, దీంట్లో రాజీ పడేందుకు వీలు లేదన్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చాలా పాఠశాలల్లో విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం లేదనే ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెనూను పాటిస్తూ విద్యార్థులకు సక్రమంగా భోజనం అందించాలని సూచించారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలు పాటించాలని, నాణ్యతతో కూడిన గుణాత్మక విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అక్కడ పరిస్థితి పై విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి విద్యార్థులతో మాట్లాడి అక్కడి సమస్యలను తెలుసుకున్న గూడూరి .ఎరిక్షన్ బాబు. నీటి సమస్య ఉందని అలాగే విద్యార్థులు చెప్పిన పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరలో పరిశీలిస్తానని చెప్పారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన భోజనం అందించడమే కోటమి ప్రభుత్వ లక్ష్యమన్న ఎరిక్షన్ బాబు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు షేక్ మాబు, ఏరువ మల్లికార్జున్ రెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, జనసేన అధ్యక్షులు కేతి వెంకట మురళి, లాయర్ కాశయ్య, చంటి, దొడ్డ శేషాద్రి, సుబ్బరాయుడు, దేశ్ నాగేంద్రబాబు, ఎలకపాటి చెంచయ్య, కటికల దానం తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలో తృతీయ స్థానం సాధించి విద్యార్థిని

వేటపాలెం, మేజర్‌న్యూస్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో 69వ అండర్-17 తైక్వాండో రాష్ట్రస్థాయి పోటీలు ఈ నెల 1వ తేది నుండి 3వ తేది వరకు ఏలూరులో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో వేటపాలెం బాలికోన్నత పాఠశాల విద్యార్థిని యార్లగడ్డ లక్ష్మీప్రియ 48-52 కేజీల విభాగంలో తృతీయ స్థానం సాధించి కాంస్య పతకం గెలుచుకున్నారు. ఈ ఘన విజయాన్ని ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజిని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల పిడిలు జె. దేవబిక్షం, జె. శ్రావణి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు లక్ష్మీప్రియను అభినందించారు.

## కార్తీక పౌర్ణమి జ్వాలా తోరణం పూజ





రేపల్లె, మేజర్‌న్యూస్: ఇసుకపల్లి గ్రామములో వేంచేసి యున్న శ్రీ భ్రమరాంబ సమేత చెన్న మల్లేశ్వర స్వామి వారి దేవస్థానము న సాయంత్రం దేవాలయము నందు కార్తీక పౌర్ణమి జ్వాలా తోరణం పూజ కార్యక్రమం జరుగును కావున భక్త మహాశయులందరూ ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి అమ్మవారి దివ్య ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదములు స్వీకరించాలని కార్యనిర్వాహణాధికారి దీవి వెంకట అప్పలాచార్యులు అర్చక స్వాములు కొమ్మూరు శివరామ కృష్ణ ప్రసాద్ కోమ్మూరు పవన్ కుమార్ శర్మ లు కోరారు.

# రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు అన్నపురెడ్డి సింధూర ఎంపిక



చీరాల, మేజర్‌న్యూస్: స్కూల్ గేమ్స్ ఫెడ్రేషన్ నిర్వహించే 69 వ రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలకు బాపట్ల జిల్లా చీరాల విజ్ఞాన భారతి పాఠశాల 9 వ తరగతి విద్యార్థిని అన్నపురెడ్డి సింధూర ఎంపికైయారని పాఠశాల డైరెక్టర్స్ భూపేంద్ర, బ్రాహ్మయ్యలు ఒక ప్రకటనలో తెలిపారు. అన్నపురెడ్డి సింధూర చదరంగం ఆటలో మండల, డివిజన్ స్థాయి పోటీలలో గెలుపొంది జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీలలో పాల్గొని గెలుపొందిందని, రాష్ట్ర స్థాయి లో నిర్వహించే 69 వ స్కూల్ గేమ్స్ ఫేడరేషన్ ఉమ్మడి ప్రకాశం జిల్లా తరుపున ఒంగోలు లోని గద్దలగుంట ఎస్ పి కే అర్ ఓరియంటల్ పాఠశాలలో నిర్వహించిన పోటీలలో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 7 వ తేదీన మన్యం జిల్లా పార్వతీ పురం బొబ్బిలి లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలలో అన్నపురెడ్డి సింధూర పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలకు ఎంపికైన అన్నపురెడ్డి సింధూర ను పాఠశాల యాజమాన్యం భూపేంద్రా, బ్రాహ్మయ్య, ప్రకాష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరీముల్లా,వ్యాయామ ఉపాధ్యాయులు మస్తాన్ రావు, ఇతర ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీలలో గెలుపొంది పాఠశాలకు, చీరాల పట్టణానికి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని ఆశభావంవ్యక్తం చేశారు.

## బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో కేబుల్ టెన్నిస్ పోటీలు



బాపట్ల, మేజర్‌న్యూస్: ఈ సందర్భంగా బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీని వాసరావు మాట్లాడుతూ క్రీడలు మనోవికాసానికి దోహదపడతాయని తెలియచేస్తూ,ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో జరిగే ఇటు వంటి విలక్షణ క్రీడా పోటీలకు బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల వేదికగా నిలవటం ఎంతో ముదా వహమని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి క్రీడా పోటీలను నిర్వహించినటానికి బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ఎప్పుడూ ముందుంటుందని,తప్పక చేయూ తనిస్తుందని అన్నారు. సెక్రటరీ మానం నాగేశ్వరరావు విజేతలుగా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులను అభినందిస్తూ, క్రీడలలో విద్యార్థులను ప్రోత్సహించడంలోనూ బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి ,పారేపల్లి చంద్ర శేఖర్,, వైస్ ప్రెసిడెంట్ -2 కోటా వీరబ్రహ్మం,,ట్రెజరర్ పాల్గొని విజేతలను ప్రత్యేకం గా అభినందించారు.

## ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డుకు అనితకుమారిరాజన్



కొల్లూరు, మేజర్‌న్యూస్: ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్ 2025-26 సంవత్సరానికి ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డును కొల్లూరు ఫోర్‌ఫ్రంట్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనితకుమారి రాజన్ ను మంగళవారం ముంబైలో ఘనంగా సత్కరించింది. ఫోర్‌ఫ్రంట్ ఇంటర్నేషనల్ విద్యార్థుల యువ విద్యార్థులను రాణించేలా ప్రోత్సహించడంలో అవిశ్రాంత నిబద్ధతతో కృషి చేసినందుకు. ఐటిఓ 2025 నవంబర్ 4న వాషిలోని విష్ణుదాస్ భావే నాట్యగృహలో నేవీ ముంబైలో అవార్డు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ అవార్డును పాండిచ్చేరి మాజీ లెఫ్టినెంట్ గవర్నర్ మరియు మొదటి మహిళా ఐపిఎస్ అధికారిణి డాక్టర్ కిరణ్ బేడి, ఒలింపిక్ పతక విజేత బ్యాడ్మింటన్ ఛాంపియన్ సైనా నెహ్వాల్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఆమెకు అభినందనలు తెలియజేశారు.

# ‘మీకోసం’ అర్జీలు పరిష్కారమే తొలి కర్తవ్యం



### ప్రతీతి రోజు కార్యాలయానికి అర్జీల స్టేటస్‌ను పరిశీలించాలి
### జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రతిరోజూ కార్యాలయానికి రాగానే ‘మీకోసం’ అర్జీల స్టేటస్ పరిశీలించటమే ప్రథమ పనిగా పెట్టుకోవాలని పలువురు జిల్లా స్థాయి అధికారులకు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. మీకోసం అర్జీలు పరిష్కారం అవుతున్న తీరుపై సంబంధిత విభాగ అధికారులతో మంగళవారం ప్రకాశం భవనంలోని తన చాంబర్లో ఆయన సమీక్షించారు. అర్జీల ఆడిట్, సకాలంలో పరిష్కారం, రీఓపెన్ కాకుండా చూడడం, అర్జీదారులతో అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై ఆయన ఆరా తీశారు. సమస్యలను సకాలంలో సహేతుకంగా పరిష్కరించడంతో పాటు అర్జీదారులతో మాట్లాడే తీరు కూడా గౌరవప్రదంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ‘మీకోసం’ కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కోణంలో అర్జీదారులకు ఫోన్ చేసి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రధానంగా రెవెన్యూ, పంచాయతీ, విద్య, రోడ్లు భవనాల శాఖలకు సంబంధించిన అర్జీలు పెండింగ్లో ఉంటున్నట్లు మీకోసం విభాగ జిల్లా నోడల్ ఆఫీసర్ మాధురి ఈసందర్భంగా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. సకాలంలో అర్జీలను పరిష్కరించడంలో జాప్యం చేస్తున్న విభాగాలను, అధికారుల వివరాలను ప్రతి రోజూ తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆమెను ఆదేశించారు. అర్జీలను పరిష్కరించడంలో జాప్యం చేస్తున్న హనుమంతునిపాడు, పుల్లల చెరువు తాసిల్దారులతో కలెక్టర్ అప్పటికప్పుడే ఫోన్లో మాట్లాడారు. డిపిఒ వెంకటేశ్వరరావు, డీఈవో కిరణ్ కుమార్, రోడ్లు భవనాల శాఖ ఎస్.ఈ రవి నాయక్‌లను కూడా తన చాంబర్‌కు పిలిపించి అర్జీల పరిష్కారంలో జాప్యం ఎంత మాత్రమూ సరికాదని స్పష్టం చేశారు. మీకోసం అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్ కృష్ణ మోహన్, సూపరింటెండెంట్ నాగజ్యోతి, అధికారులు పాల్గొన్నారు.



## లోకేష్‌ను కలిసిన టిడిపి నాయకులు

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను దర్శి టిడిపి నాయకులు కలిశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. లోకేష్‌ను నియోజకవర్గం తెలుగుయువత కార్యదర్శి గుర్రం బాలకృష్ణ, టిడిపి నాయకులు అంబటి గోవిందరెడ్డి, అంబటి వెంకటేశ్వర రెడ్డి తదితరులు కలిశారు. అనంతరం లోకేష్ ను పూల మాల శాలువాతో ఘనంగా సన్మానించారు.

## దివ్యక్షేత్రాల సందర్శనకు ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు



సి.యస్.పురం, మేజర్‌న్యూస్: కార్తీకమాసం సందర్భంగా పంచారామ క్షేత్రాల దర్శనానికి అదేవిధంగా శబరిమల ఇతర పుణ్యక్షేత్రాల సందర్శనకు కనిగిరి ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తుందని అవసరమైన వారు ఆర్టీసీ కల్పిస్తున్న అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ సిబ్బంది తెలిపారు. బుధవారం సిఎస్ పురం పరిసర గ్రామాల్లో పలువురిని కలిసి ఆర్టీసీ కల్పిస్తున్న అవకాశాలు వసతులు గురించి కరపత్రాలు అందజేసి అవసరమైన వారు కనిగిరి డిపో మేనేజర్ 9959225701 నెంబరును సంప్రదించగలరని ఆర్టీసీవారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది సుబ్బారావు, యాళ్ల నారాయణ, రాధ పాల్గొన్నారు.

# చెకుముకి పోటీల్లో చాకిచర్ల జడ్పీహెచ్ఎస్ ప్రథమస్థానం



ఉలవపాడు,మేజర్‌న్యూస్: మండలంలోని చాకిచర్ల ఉన్నత పాఠశాలలో చెకుముకి సైన్స్ సంబరాలు 2025 ఏడాదిలో భాగంగా జరిగిన పోటీల్లో చాకిచర్ల ఉన్నత పాఠశాల జట్టు ప్రథమస్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.జనార్దన రావు మంగళవారం తెలిపారు. చెకుముకి సైన్స్ సంబరాల కమిటీ ఆధ్వర్యంలో చాకిచర్ల పాఠశాల సైన్స్ విభాగంలో జరిగిన పోటీల్లో పాఠశాల జట్టు ప్రథమ స్థానం సాధించింది. ఈ పోటీల్లో మండలంలోని ఉన్నత పాఠ శాల నుండి సైన్స్ జట్లు పాల్గొన్నాయి. గెలుపొందిన జట్టుకు బహుమతి ప్రదానం చేశారు. అనంతరం చెకుముకి సంబరాల నూతన కమిటీ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంబరాల నూతన కమిటీ అధ్యక్షులుగా చాకిచర్ల ప్రధానోపాధ్యాయులు కే.జనార్దన రావు, కార్యదర్శి పి.శరత్, మహిళా కార్యదర్శి డి.నీరజ, గౌరవాధ్యక్షులుగా భీమవరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి సుబ్బారావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అబ్జర్వర్ కృష్ణ కుమార్ ప్రకటించారు.



## ఎమ్మెల్యే ఉగ్రను కలిసిన టిడిపి యువనేత మన్నేపల్లి కార్తీక్

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మండల కేంద్రమైన సీఎస్ పురం పంచాయతీ వార్డు మెంబర్, టిడిపి యువనేత మన్నేపల్లి కార్తీక్, పలువురు అభిమానులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం కనిగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి ఈనెల 7వతేది శుక్రవారం సంగిశెట్టి శ్రీనాథ్ వివాహానికి తప్పనిసరిగా రావాలని కోరుతూ పెండ్లి శుభలేఖను ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రను కలిసిన వారిలో చావా సుబ్బయ్య, మన్నేపల్లి కార్తీక్, జి.హెచ్.నాయుడు, సంగిశెట్టి శ్రీనాథ్ తదితరులు ఉన్నారు.

## బండ్లమూడిని సందర్శించిన తహసీల్దార్ బ్రహ్మయ్య



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఈనెల3న మండలంలోని బండ్లమూడి గ్రామంలో జరిగిన గొడవల నేపథ్యంలో క్షతగాత్రులను ఒంగోలు రిమ్స్ హాస్పిటల్లో చీమకుర్తి మండల తహసీల్దార్ ఆర్.బ్రహ్మయ్య పరామర్శించారు. అనంతరం బండ్లమూడి ఎస్సీ కాలనీ నందు పర్యటించి గాయపడిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. బండ్లమూడి గ్రామంలో ప్రస్తుత పరిస్థితులను పోలీసుల నుండి అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో ఎటువంటి గొడవలు జరగకుండా ప్రశాంత వాతావరణం ఉండేలా సంయమనం పాటించాలని తహసిల్దార్ ఆర్ బ్రహ్మయ్య సూచించారు.

# లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ





పొదిలి, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంగళవారం పలువురు లబ్ధిదారులకు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంతలక్ష్మి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. పేద వర్గాల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్,రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, జిల్లా కార్యదర్శి ఎర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, శివాలయం చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మండల కన్వీనర్ దొర్నాల అంజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, తానికొండ వెంకట్రావు, మండల ప్రధానకార్యదర్శి కాటూరి శ్రీనివాసులు,జిల్లా టిఎన్ ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా,ఎం సి డైరెక్టర్ డైరెక్టర్ సోమిశెట్టి శ్రీదేవి,మాజీ ఉప సర్పంచ్ షేక్ జిలానిభాష, న్యాయవాది షేక్ షబ్బీర్, యువ నాయకులు షేక్ కాలేశా, షేక్ మొహమ్మద్, ముల్లా ఖయ్యూం, షేక్ అల్లా బకాష్,తానికొండ వెంకటరావు, మీగడ ఈశ్వర్ రెడ్డి, వీరిశెట్టి సురేష్, మహిళా నాయకులు షేక్ మెహరున్నీషా బేగం, ముక్కెర కిరణ్మై, పంచాయతీ జిలాని పాల్గొన్నారు.

## పాడి పరిశ్రమకు సీఎం చంద్రబాబు పెద్దపీట



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: పాడిపరిశ్రమ అభివృద్ధికి పాల ఉత్పత్తిదారుల సంక్షేమం కోసం నారా చంద్రబాబు నాయుడు పెద్ద పేట వేసినట్లు శంకరాపురం గ్రామ సర్పంచ్ కోరపాటి మహేశ్వరి నారాయణస్వామి అన్నారు శంకరాపురం గ్రామంలో మినీ గోకులం షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఆ సర్పంచ్ మహేశ్వరి నారాయణస్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పాడి పరిశ్రమ అభివృద్ధికి పలు పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని ఆయన అన్నారు ఏపీవో వెంకటరావు మాట్లాడుతూ మండలానికి 51మినీ గోకుల షెడ్లు మంజూరయ్యాయని తెలిపారు. లబ్ధిదారులు వెంటనే నిర్మాణాలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఈసీ జి.శివరామకృష్ణ, రిటైర్డ్ ఎస్సై పేరం ఆంజనేయులు, పోలవరం నీటి సంఘం అధ్యక్షులు వట్టి కొండ కోటేశ్వరరావు, పేరం హనుమంతరావు లబ్ధిదారులు పాల్గొన్నారు.


సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## స్పెషల్ బ్రాంచ్‌ని ప్రక్షాళన చేయాలి : నీలం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎస్సీ ఎస్టీ సెల్, స్పెషల్ బ్రాంచ్‌లకు డీఎస్పీలను నియమించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. మంగళ వారం ఒంగోలులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాగేంద్రరావు మాట్లాడుతూ స్పెషల్ బ్రాంచ్‌ని ప్రక్షాళన చేయాలన్నారు. గుంటూరు ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి స్పెషల్ బ్రాంచ్ సిఐ రాఘవేంద్రను వేకెన్సీ రిజర్వ్ పంపటాన్ని స్వాగతిస్తున్నామన్నారు. స్పెషల్ బ్రాంచ్‌కు గతంలో మరియదాసు డిఎస్పీగా ఉన్నారని, ఆయన రిటైర్ అయ్యాక, డీఎస్పీ పోస్టు భర్తీ చేయలేదన్నారు. స్పెషల్ బ్రాంచ్ సీఐగా సుదీర్ఘకాలం పనిచేసిన రాఘవేంద్ర జిల్లా ఎస్పీకి ప్రజా ప్రతినిధులకు మధ్య, అలాగే జిల్లా ఎస్పీకి – ప్రజా సంఘాల నాయకులకు మధ్య, అలాగే జిల్లా ఎస్పీకి బాధిత ప్రజలకు మధ్య దూరం పెంచాడన్నారు. గతంలో ఎస్పీ గ్రీవెన్స్‌కు వెళ్లే ప్రతి బాధితుడి సమస్యను ఎస్పీ స్వయంగా తెలుసుకునే వారన్నారు. రాఘవేంద్ర స్పెషల్ బ్రాంచ్ సిఐగా వచ్చాక, గ్రీవెన్స్‌ను కూడా సినిమా షూటింగ్లా మార్చేశారన్నారు. బాధితులను స్క్రీనింగ్ చేసి, వెనక్కి పంపుతున్నారన్నారు. ఎస్పీని కలవనివ్వడం లేదన్నారు. ఎంతమంది ప్రజలు ఎస్పీకి ఫోన్ చేసి నేరుగా తమ సమస్య చెప్పుకోగలరని నాగేంద్ర ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రకాశం జిల్లాలో ఎస్సీ ఎస్టీ సెల్లుకు, అలాగే స్పెషల్ బ్రాంచ్ కు డిఎస్పీలను నియమించాలన్నారు.

## చెకుముకి సైన్స్ పరీక్షలో విజేతలు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ నందు మండల స్థాయి చెకుముకి సైన్స్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం పరిశీలనా దృష్టితోను, ప్రశ్నించే తత్వంతోను అధ్యయనం చేయాలని అన్నారు. మంగళవారం కొత్తపట్నం జడ్పీహెచ్‌ఎస్‌లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించబడ్డాయి. మండలంలోని 6 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థి బృందాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక స్పృహ, ప్రశ్నించే తత్వం, పరిశోధన పట్ల–సైన్స్ పట్ల ఆసక్తి కలిగి ఉండాలని ఈ చెకుముకి సైన్స్ సంబరాలు అందుకు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.హరిబాబు,జి ఉమామహేశ్వరి, యు శ్రీనివాసన్, కే లక్ష్మీనారాయణ, బి నిర్మలాదేవి, పి నిర్మల, ఆర్ ఉమామహేశ్వరి, దేవకృప, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు. ఈ మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల సందర్భంగా నిర్వహించిన సైన్స్ పరీక్షలో జడ్పీహెచ్‌ఎస్ ఈతముక్కల విద్యార్థులు ప్రథమ స్థానం పొందారు.

## పంచాయతీ ఆదాయ వనరులు ప్రజల సహకారంతో బలోపేతం చేసుకోవాలి

### జిల్లా పంచాయతీ అధికారి యం. వెంకటేశ్వరరావు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ ఆదాయ వనరులు వనరులు ప్రజల సహకారంతో బలోపేతం చేసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి ఎం. వెంకటేశ్వరావు అన్నారు. మంగళవారం మంగళ వారం కొత్తపట్నం మండలం గమల్లపాలెం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఇంటి పన్ను సకాలంలో చెల్లించాలనే సూచనలు చేశారు. క్యూఆర్ కోడ్ ద్వారా ఇంటి పన్ను వసూలు విధానాన్ని పరిశీలించి, ప్రతి గ్రామానికి టార్గెట్ ఫిక్స్ చేసి, టీమ్‌ల వారీగా వసూళ్లు వేగంగా పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. పంచాయతీ ఆదాయ వనరులు బలోపేతం కావడానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీకృష్ణ, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి వేణుగోపాల కృష్ణమూర్తి, పంచాయతీ, కార్యదర్శి, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వయం సమృద్ధి భారత్ లక్ష్యంతో ముందుకు పోవాలి

పొదిలి, మేజర్‌న్యూస్ : మంగళవారం పొదిలి పట్టణంలో పొదిలి మండలం బిజెపి శాఖ ఆధ్వర్యంలో ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమంలో భాగంగా 'ప్రతి ఇంటా స్వదేశీ – ఇంటింటా స్వదేశీ' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు హనం ఆశారావు, జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి పాల్గొని ప్రసంగించారు. హనం ఆశారావు మాట్లాడుతూ ప్రసంగంలో స్వదేశీ పరిజ్ఞానంతో భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ ద్వారా మన శత్రువులను కోల్పోలేని దెబ్బతీసి మన దేశాన్ని కాపాడిన విధంగా మన దేశ సరిహద్దు లోపల మనమందరము కలిసి స్వదేశీ పరిజ్ఞానంతో స్వదేశీ మంత్రంతో భారతదేశ ఆర్థిక వ్యవస్థను పటిష్ట పరిచి దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా నిర్మాణం చేయాలన్నారు.






## ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఎంపీడీఓ

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీడీఓ సురేష్ బాబు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆశ డే సందర్భంగా ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం, ఎంఎల్ హెచ్‌పిలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో పంచాయితీ వారితో కలిసి శానిటేషన్ చేయించుకోవాలని వివరించారు. వైద్యాధికారి అనిల్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఎక్కడెక్కడ అయితే నీళ్లు నిలబడి ఉం టాయో అక్కడ అబేట్ లేదా బ్లీచింగ్ పౌడర్ పంచాయితీ వారికి తెలియపరచి స్ప్రే చేయించాలని, ఎక్కడా విష జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్తలు వహించి ఇంటింటికి లార్వా సర్వే నిర్వహించాలని, సీజన్లో డయేరియా ప్రబలే అవకాశం ఉన్నందున పరిశుభ్రమైన నీరు అందించాలని క్లోరినేషన్ చేయించాలని వైద్యాధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి, సూపర్వైజర్లు, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు నిత్యవసరాలు పంపిణీ

పంగులూరు, మేజర్‌న్యూస్: మెంధా తుఫాను కారణంగా దెబ్బతిని ఇబ్బందుల్లో ఉన్న చేనేత కార్మికులను ఆదుకోవడం కోసం ప్రభుత్వం నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తుందని మండల తాసిల్దార్ పోపూరి సింగారావు అన్నారు. మండలంలోని కొండ మంజులూరు నందు ముంత తుఫాన్ కారణం వలన దెబ్బతిన్న 59 చేనేత కార్మికులకు ప్రభుత్వం వారు 50 కేజీలు బియ్యం కందిపప్పు కేజీ పామాయిల్ కేజీ, బంగాళాదుంపలు కేజీ, ఉల్లిపాయలు కేజీ నిత్యవసర సరుకులను తాసిల్దారు సింగారావు పంపిణీ చేశారు. ఈ పంపిణీకి తహసీల్దార్ పోపూరి సింగారావు, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్వేత, వీఆర్వో రవి, గ్రామ నాయకులు చింతల సహదేవుడు, రేషన్ డీలర్ సుబ్బారెడ్డి , సొసైటీ అధ్యక్షులు బత్తుల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## నగర పంచాయతీ స్టూడెంట్ వింగ్ జనరల్ సెక్రటరీగా డానియల్

పొదిలి, మేజర్‌న్యూస్:నగర పంచాయతీ స్టూడెంట్ వింగ్ కమిటీ విభాగం జనరల్ సెక్రటరీగా సిహెచ్.డాని యల్ నియమితులయ్యారు. ఈ సంద ర్భంగా తనకు పదవి వచ్చేందుకు సహకరించిన గిద్దలూరు మాజీ శాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అన్నా వెంకట రాంబాబు, వైకాపా నగర పంచాయతీ అధ్యక్షులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, మండల వాలంటీ అధ్యక్షుడు గొలమారి చెన్నారెడ్డి లకు సిహెచ్ డానియల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతా నికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

దర్శి,మేజర్‌న్యూస్:పట్టణంలో బుధవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు పట్టణ ఏఈడిఏ సచ్చన్ కుమార్ తెలిపారు. ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంట వరకు 11కెవి పుచ్చలమెట్ట ఫీడర్ లైన్ మెయింటెనెన్స్, చెట్టు కొమ్మలు తొలగించుటకు,11కేవీ లైన్ పరిధిలో ఉండే పుచ్చల మెట్ట, మోటుపల్లి రోడ్డు, శిద్దనగర్, సీఐ ఆఫీసు ఏరియా, శివాలయం రోడ్డు , మున్సిపల్ ఆఫీసు ఏరియాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎఈ తెలిపారు. దర్శి వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించగలరని ఎఈడిఏ సచ్చన్ కుమార్ తెలిపారు.

## మండల స్థాయి చెకుముకి ప్రతిభా పరీక్షకు 60టీములు హాజరు



కొనకనమిట్ల, మేజర్ న్యూస్: జె వి వి ఆధ్వర్యంలో పొదిలిలోని బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన చెకుముకి ప్రతిభా పరీక్షలకు ఆరు మండలాల నుంచి 60 టీములు, ఒక్కొక్క టీముకు ముగ్గురు చొప్పున మొత్తం 180 మంది విద్యార్థులు హాజరయ్యారని జె వి వి జిల్లా ఉపాధ్యక్షులు దాసరి గురుస్వామి, కార్యదర్శి బి దేవప్రసాద్ తెలిపారు. ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల 8, 9,10 తరగతి విద్యార్థులు ఈ పరీక్షలు రాసారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరచి జిల్లా స్థాయి చెకుముఖి ప్రతిభ పరీక్షకు అర్హత సాధించారన్నారు. పొదిలి మండలం ఉప్పలపాడు జడ్పీహెచ్‌ఎస్, మాంటిసోరి స్కూలు విద్యార్థులు, కొనకనమిట్ల జడ్పీహెచ్‌ఎస్, దొనకొండ మండలం ఆరవల్లిపాడు జడ్పీహెచ్‌ఎస్, వివేకానంద పాఠశాల, మరిపూడి మండలం కాకర్ల జడ్పీహెచ్‌ఎస్, గీతాంజలి పాఠశాల, కురిచేడు మండలం కల్లూరు జెడ్ పి హెచ్ ఎస్, దర్శి మండలం పోతవరం జడ్పీహెచ్‌ఎస్ , దర్శి కి జి జి పాఠశాలలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి చెకుముకి పరీక్ష రాసేందుకు అర్హత సాధించారు. తొలుత చెకుముకి ప్రతిభ పరీక్ష ప్రశ్నపత్రాలను జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు దాసరి గురుస్వామి కార్యదర్శి బి దేవప్రసాద్, లాలూ పౌండేషన్ చైర్మన్ కరిముల్లా బేగ్, జె వివి గౌరవ సలహాదారులు యలమందారెడ్డి, దర్శి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి విజయభాస్కర్, పొదిలి,కొనకనమిట్ల, మరిపూడి మండలాల జె వి వి ప్రతినిధులు వెంకటేష్ పివి కొండయ్య, ఆంజనేయచౌదరి, రాష్ట్ర గాండ్ల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు చిట్టం శెట్టి వెంకట కృష్ణారావు, కోలాటం మాస్టర్ కటకం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. భోజన ఏర్పాటు చేసిన దాత చట్టం శెట్టి వెంకట కృష్ణారావును, మెడల్స్ ఇచ్చిన దాత అభిబుల్లా ఫౌండేషన్ చైర్మన్ కరిముల్లా బేగులను సాలువలు కప్పి, పూలమాలతో ఘనంగా సత్కరించారు.

## మీకు నష్టం రానివ్వం

**మొదటి పేజీ తరువాయి** ప్రతి అసోసియేషన్ నుండి ఇద్దరు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులతో చర్చించి వారం రోజుల్లో నివేదిక అందించాలని మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశించారు. న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అసోసియేషన్ బృందానికి మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సంతనూతలపాడు నియోజకవర్గంలో గ్రానైట్ ఫ్యాక్టరీల యూనియన్ సభ్యులు కాట్రగడ్డ రమణయ్య, మార్బుల్ బుజ్జి , వైఎస్, లగడపాటి శ్రీనివాసరావు, మలినేని వెంకటేశ్వర్లు, ఆళ్ళ రవి, ఎన్. సుబ్బారావు, భవాని ప్రసాద్, కోటి రెడ్డి, పార్థసారథి రెడ్డి, యర్రనేని కోటేశ్వరరావు, తాతినేని రాము, తదితరులు పాల్గొన్నారు.

# స్వదేశీ వస్తువులను వినియోగించాలి: కొండిశెట్టి రమణయ్య



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రతిఒక్కరు స్వదేశంలో మనం తయారు చేసిన వస్తువులను వినియోగించుకుని విదేశీ వస్తువులు బహిష్కరించాలని బిజెపి కనిగిరి నియోజకవర్గ కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య అన్నారు. బుధవారం మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణంలో ఆత్మనిర్భర భారత్ సంకల్ప అభియాన్ మండల ప్రవాస యోజన కార్యక్రమం మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్లవెంకటసత్యం అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా బిజెపి జిల్లాకార్యవర్గ సభ్యులు ఇండ్ల వెంకటసత్యం అధ్యక్షతన సమావేశం నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలో వ్యాపారసంస్థలకు ఇళ్లవద్ద ప్రతిఇంటా స్వదేశీ ఇంటింటా స్వదేశీ స్టిక్కర్లు అంటించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం దేశాభివృద్ధికి విశేషంగా కృషిచేస్తూ ప్రజాసంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చి ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అనేక చర్యలు తీసుకున్నట్లు అందులో భాగంగా ఇటీవల జిఎస్టీ తగ్గించి సుమారు 395 వస్తువులు ధరలు తగ్గించారని అదేవిధంగా ఆత్మనిర్భర భారత్ నిర్మాణంలో భాగంగా ప్రతిఒక్కరు స్వదేశంలో తయారు చేసిన వస్తువులను వినియోగించి కేంద్రప్రభుత్వ ఆశయాన్ని సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండిశెట్టి వెంకటరమణయ్య, ఇండ్ల వెంకటసత్యం, బి.రమేష్, పెద్దిరెడ్డి వెంకట రమణారెడ్డి, చెన్నయ్య, సాదు వెంకటేశ్వర్లు, మన్నేపల్లి మాల్యాద్రి, స్థానిక ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.



## పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగ పరుచుకోవాలి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ కారణంగా మండలం లోని దిండి గ్రామపంచాయతీలో సోమవారం శ్రీ సత్య సాయి బాబా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య అధికారి ఎం. హేమ ప్రియ పాల్గొని 100 పశువులకు, 300 గొర్రెలకు, 200 కోళ్లకు, వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తీరా ప్రాంత ప్రజలు ఈ ఉచిత పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగపరుచుకోవాలన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పున్నయ్య శాస్త్రి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మరియు తుఫాను కారణంగా ప్రభుత్వం నుండి వచ్చిన 5 కట్టల పశువుల దాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు పశు రైతులకు అందజేశారు.



## సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై దాడులు

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కనిగిరి పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు తయాటరు చేసినా,నిల్వ ఉంచినా, పంపిణీ చేసినా కఠిన చర్యలు తప్పవని మునిసిపల్ కమీషనర్ పి. కృష్ణ మోహన్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం పురపాలక సంఘం పరిధిలోని కూరగాయల దుకాణాలు, బేకరీలు, నిత్యావసర దుకాణాలు తదితర వ్యాపార కేంద్రాల్లో ప్లాస్టిక్ కవర్లపై ప్రత్యే క తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా అధికా రులు 20 కిలోల ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకుని రూ.10వేలు జరిమానా వసూలు చేశారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను అమ్మిన, నిల్వ ఉంచిన వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని, ట్రేడ్ లైసెన్సులు రద్దు చేసి, దుకాణాలను సీజ్ చేస్తామమన్నారు. ఎన్ని సార్లు చెప్పినా కొంతమంది పద్ధతి మార్చుకోవట్లేదని, ఈ సారి ప్లాస్టిక్ కవర్లు దొరికితే షాపు సీజ్ చేసి మూసేస్తామని కమిషనర్ హెచ్చరించారు. ఈ తనిఖీల్లో శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, సచివాలయ సానిటరీ సెక్రటరీలు, ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## చెకుముకి పోటీలు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిస్తాయి



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు నారాయణ రెడ్డి, రామిరెడ్డి పాల్గొని ప్రశ్నా పత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 36 సంవత్సరాలుగా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని, ప్రశ్నించే తత్వాన్ని, సృజనాత్మకతను పెంపొందించడానికి జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషిని వారు అభినందించారు.జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని, కూల్ డ్రింక్స్ త్రాగవద్దని, సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. కనిగిరి మండలంలోని 20 ప్రభుత్వ, 9 ప్రైవేటు పాఠశాలలకు చెందిన 8,9,10 విద్యార్థులు 70 మంది పాల్గొన్నారు. ప్రభుత్వ రంగంలో ఏపి మోడల్ స్కూల్ ,ప్రైవేట్ రంగంలో గోమతి హైస్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు. విజేతలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమణారెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్,పిల్లి గిరిజ, కనిగిరి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మేడం కోటిరెడ్డి, కలాం షరీఫ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఖుద్దూస్ అధ్వర్యంలో కోటి సంతకాల ఉద్యమం

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రజా వైద్యాన్ని ప్రైవేటు వ్యక్తులకు తాకట్టు పెడుతూ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తూ పేద ప్రజలకు కూటమి ప్రభుత్వం అన్యాయం చేస్తుందని వైయస్సార్ పార్టీ పట్టణ అధ్యక్షులు కరేటి శేషగిరి రావు అన్నారు.మంగళవారం 26 వా వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్.అబ్దుల్ కుద్దుస్ అధ్వర్యంలో నాయకత్వంలో కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరేటి మాట్లాడుతూ సామాన్య ప్రజల ఆత్మగౌరవం అంశంగా పరిగణించిన జనం ఈ ఉద్యమానికి మద్దతు పలుకుతూ సంతకాలు చేస్తున్నారన్నారు ప్రభుత్వ తీరును నిలదీస్తూ తమ నిరసనను తెలియజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీలు చిత్రాల ఓబెద్,చిమాట బాలాజీ, కౌన్సిలర్ చదలవాడ శ్రీనివాసరావు,రేపల్లె మండల కన్వీనర్ మేడికొండ అనీల్, రేపల్లె మండల మహిళా అధ్యక్షురాలు నాగలక్ష్మి, రేపల్లె పట్టణ మహిళా అధ్యక్షురాలు ఉషారాణి, వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల వద్ద పోలీసు నిబంధనలు పాటించాలి




కనిగిరి, మేజర్‌న్యూస్: కార్తీక మాసం ఈనెల 5న జరిగే కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు, కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ ఆదేశాల మేరకు భక్తుల రద్దీ అధికంగా ఉండే ఆలయాలు, నదులు, చెరువుల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు కనిగిరి సీఐ షేక్ ఖాజావలి తెలిపారు. ముఖ్యంగా పుణ్యస్నానాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించే సమయంలో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలన్నారు. అధిక రద్దీ ఉన్న ఆలయాల్లో ఆలయ కమిటీల నిర్వాహకులు క్యూ లైన్లలో తోపులాటలు జరగకుండా ఓపికతో, ప్రశాంతంగా దర్శనం, పుణ్య స్థానాలు వంటివి జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులు ముఖ్యంగా దీపాలు వెలిగించే సమయంలో ఇతర వస్తువులు లేదా వ్యక్తులకు అంటుకోకుండా అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కనిగిరి సర్కిల్ పరిధిలో తుఫాన్ ప్రభావం వల్ల వాగులు, చెరువులుకు అధికంగా నీరు వచ్చి చేరిందన్నా రు. నదులు, వాగులు, చెరువుల వద్ద పుణ్యస్నా నాలు చేసేటప్పుడు లోతైన ప్రాంతాలకు వెళ్ళరాదన్నారు. కార్తీక పౌర్ణమితో పాటు రానున్న మరో రెండు కార్తీక సోమవారాలు ఈ జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.



## చెకుముకిలో విద్యార్థుల ప్రతిభ

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: బుధవారం సిఎస్‌పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మండలస్థాయి చెకుముకి టాలెంట్ పరీక్షలో మండలంలోని అంబవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సిద్దిక్, సంతోష్, గిరీష్ అత్యుత్తమ ప్రతిభ కనబరచి మండలస్థాయిలో ప్రధమస్థానంలో రాణించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యస్.యం.షరీఫ్, సీనియర్ ఉపాధ్యాయుడు కమ్మనేతి వెంకటేశ్వర్లు, సిబ్బంది మండల స్థాయిలో రాణించిన విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని ప్రతివిద్యార్థి కష్టపడి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు.



## ఈ పంట నమోదు ముగిసింది

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రస్తుతం ఈ పంట నమోదు కార్యక్రమం ముగిసిందని మండల వ్యవసాయ శాఖ అధికారి మహేష్ బాబు తెలిపారు మంగళవారం మండలంలోని బేతపూడి గుడ్డికాయలంక గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మహేష్ మాట్లాడుతూ ఈ పంట నమోదు జాబితాలు రైతుసేవ కేంద్రాల్లో పొందుపరిచామని ఏదైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని అలాగే రైతు విశిష్ట సంఖ్య రైతు విశిష్ఠ సంఖ్య సంబంధించి ఇంకా ఎవరైనా రైతులు నమోదు చేసుకున్నట్లయితే వారం రోజుల్లోగా నమోదు చేసుకోవాలని తద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే పథకాలకు అర్హులవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రైతు సేవా సిబ్బంది శివకృష్ణ తేజ గ్రామ రైతులు పాల్గొన్నారు

## భైరవకోనలో కార్తీకపౌర్ణమి ఏర్పాట్లు పూర్తి





సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో కార్తీకపౌర్ణమిని పురస్కరించుకుని గురువారం భైరవకోన వచ్చు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్నివసతులు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి డి.వంశీకృష్ణారెడ్డి, దేవస్థానం నిర్వాహకు లు (చైర్మన్)ముప్పాళ్ల శ్యామసుం దరరాజు తెలిపారు. కార్తీకపౌర్ణమి సందర్భంగా దేవస్థానం పరిసరాలను ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా దేవాదాయశాఖ అధికారి పానకాలరావు, ఈఓ వంశీకృష్ణారెడ్డి,ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, స్థానిక యస్ఐ వెంకటేశ్వర నాయక్, ముప్పాళ్ల శ్యామసుందరరాజు, జి.వెంకట రామరాజు, సొసైటీ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, తదితరులు జలపాతం వద్ద పరిస్థితిని పరిశీలించి ప్రజలకు భక్తులకు ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించినట్లు అదేవిధంగా దేవస్థానం అమ్మవారు స్వామివార్ల దర్శనానికి ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు వాహనాల పార్కింగ్ ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఇఓ వంశీకృష్ణారెడ్డి తెలిపారు.

## బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్‌గా చివ్వాకుల



బాపట్ల, మేజర్‌న్యూస్: స్టేట్ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ గా శివాకుల దుర్గాప్రసాద్ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ పదవిలో నన్ను నియమిస్తూ అధిష్టానం తీసుకున్న నిర్ణయాన్ని సంతోషం వ్యక్తపరిచారు ప్రత్యేకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అందరికీ న్యాయం చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## డివిజన్ ఆటల పోటీలకు సూరేపల్లి విద్యార్థులు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రేపల్లె మాంటిసోరీ పాఠశాలలో మంగళవారం జరిగిన బాపట్ల డివిజన్ ఆటల పోటీలలో మండలంలోని సూర్య పల్లి విపి అండ్ జి ఎస్ ఎం ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్ 17 విభాగంలో విజేతలుగా నిలిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూచిభట్ల శ్రీనివాసా శర్మ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూలుక్కా భావనీ ప్రసాద్ (10)షాట్ పుట్, డిస్క్ త్రో లలో ద్వితీయస్థానం బొర్రా నాగ వెంకట సూర్య(8) షాట్ పుట్ తృతీయస్థానం,డిస్క్ త్రో ద్వితీయ స్థానం, మోర్ల అక్షర (9) హైజంప్ లో ద్వితీయ స్థానం సాధించారన్నారు. వీరంతా బుధవారం వ్యాయామ ఉపాధ్యాయులు జివివిఎస్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లా సెలెక్షన్స్‌కు వెళ్ళనున్నారనీ హెచ్‌ఎం శ్రీనివాసశర్మ తెలిపారు.



# ప్రైవేటు బస్సుల్లో విస్తృతంగా తనిఖీలు


**ఎంవిఐ, పోలీసుల సంయుక్తంగా నిర్వహణ**

**ప్రయాణీకుల భద్రత లక్ష్యంగా డ్రైవర్లకు పలు సూచనలు**

**బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ వెల్లడి**











సూర్యప్రతినిధి, బాపట్ల

నిబంధనలకు విరుద్ధంగా బస్సులను నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రజల భద్రతే మా ధ్యేయమని బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. మంగళవారం జిల్లా వ్యాప్తంగా ప్రధాన రహదారులలో ప్రైవేట్ వాహనాలు, అద్దె వాహనాలను తనిఖీ చేసి వాటి పత్రాలను పరిశీలించారు. అనంతరం డ్రైవర్లకు బాపట్ల జిల్లా పోలీసు అధికారులు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో ప్రధానంగా ఎన్‌హెచ్-16, ఎన్‌హెచ్-216 రహదారులు ఉన్నాయని పేర్కొన్నారు. ఇటీవల చోటు చేసుకున్న కొన్ని సంఘటనల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా జిల్లాలోని పోలీసు అధికారులు ఎంవిఐ అధికారులతో కలిసి సంయుక్తంగా బస్సులు తనిఖీ నిర్వహించారు. ఈ బస్సులు తనిఖీ చేసే సమయంలో బస్సులను రోడ్డు పక్కన సురక్షితమైన ప్రదేశంలో నిలిపి బస్సు డ్రైవర్‌కు ఆల్కహాల్ పరీక్ష నిర్వహించడం, బస్సు పర్మిషన్, ఫిట్ నెస్, డ్రైవర్ లైసెన్స్ సంబంధిత ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారని వెల్లడించారు. ప్రయాణికులు నగదును చెల్లించి ప్రయాణం చేసేటప్పుడు సౌకర్యంతో పాటుగా రక్షణ పరమైన సౌకర్యాలు కూడా పొందే హక్కు ఉందన్నారు. ప్రయాణికులు కూడా బస్సు ఎక్కేటప్పుడు అత్యవసర ద్వారం, తీసుకుంటున్న జాగ్రత్తలు సరి చూడాలన్నారు. డ్రైవర్ ఆ బస్సు సిబ్బంది పరిస్థితులు గమనిస్తూ ఉండాలన్నారు. ఏదైనా భద్రతాపరమైన లోపం ఉన్నా, డ్రైవర్, సిబ్బంది భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించినా, ఆల్కహాల్ తాగినట్టు అనుమానంగా ఉన్న వెంటనే 112 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలియజేశారు.

# 7న డిఆర్‌సి సమావేశం

**పూర్తిస్థాయి సమాచారంతో సన్నద్ధం కావాలి**

**జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు ఆదేశం**



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా సమీక్ష కమిటీ (డిఆర్సి) సమావేశానికి పూర్తిస్థాయి సమాచారంతో సన్నద్ధం కావాలని కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. ఈనెల ఏడో తేదీన డిఆర్సి సమావేశం ఉన్న నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల కృష్ణతో కలిసి వివిధ విభాగాల ఉన్నతాధికారులతో మంగళవారం ప్రకాశం భవనంలోని తన చాంబర్లో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గత సమావేశంలో మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు తయారు చేయడంపై చర్చించారు. జిల్లాలో ఇటీవలి తుఫాన్ ప్రభావం, వివిధ రంగాలలో నష్టం, వాటి అంచనాల రూపకల్పన, తదితర అంశాలపై పూర్తిస్థాయి సమాచారంతో సమావేశానికి సిద్ధం కావాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.

# ఉద్యోగాల పేరుతో మోసం

**మొదటి పేజీ తరువాయి** పీఏలు శ్రీకాంత్, రామకృష్ణ, అనుచరులు శ్రీగణేష్ కు డబ్బు ఇచ్చినట్లు ప్రకాశం జిల్లా దోర్నాలకు చెందిన బాధిత విద్యార్థి కృష్ణ మీడియాకు తెలిపాడు. ఉద్యోగాలిస్తామని రజని పీఏలు శ్రీకాంత్, రామకృష్ణ డబ్బు అడిగితే, మేడమ్ తో మాట్లాడించాలని ఆ తర్వాతే ఇస్తానని తాను చెప్పినట్లు బాధితుడు వెల్లడించాడు. ఆ తర్వాత పీఏలు అప్పటి మంత్రి రజిని వద్దకు తీసుకువెళ్లారని తాను ఉద్యోగం కోసం అడిగితే ఏదైనా ఉంటే పీఏలతో మాట్లాడుకోవాలని ఆమె సూచించినట్లు బాధితుడు వివరించాడు. తనకు రజిని పీఏలకు మధ్య శ్రీగణేష్ ఉన్నాడని స్పష్టం చేశాడు. డబ్బు వసూలు చేసిన తర్వాత ఉద్యోగాలు ఇవ్వలేదని, మూడేళ్లుగా తిప్పించుకుంటారని వాపోయారు. మాజీ మంత్రి రజినీపై వైసీపీ నేతలు కూడా ఆరోపణలు, ఫిర్యాదులు చేస్తుండటం ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే చిలకలూరిపేటలో మాజీ మంత్రి రజిని తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. స్టోన్‌క్రషర్ వ్యాపారిని బెదిరించి డబ్బు వసూలు చేశారని ఇప్పటికే ఆమెపై కేసు నమోదైంది. ఇప్పుడు తాజాగా ఉద్యోగాల పేరుతో మోసం వ్యవహారంలోనూ బాధితులు మాజీ మంత్రి పేరును ప్రస్తావిస్తుండటం హీట్ పుట్టిస్తోంది.

# ప్రజల సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యత

**మీకోసం అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలి - సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు ఆదేశం**






ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నందున, జిల్లాలోని అధికార యంత్రాంగం కూడా అదే దృక్పథంతో వ్యవహరిస్తూ పిజిఆర్ఎస్‌లో వచ్చే అర్జీలను నిర్ణీత గడువులోపు పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి తహసీల్దార్లు, ఎంపిడిఓలు, వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, మత్స్య శాఖ, పశు సంవర్ధక శాఖ, డ్వామా, డిఆర్‌డిఏ, మున్సిపల్ కమిషనర్‌లు, పంచాయతీ రాజ్, ఆర్‌అండ్‌బి, తదితర అధికారులతో సమీక్షించారు. తొలుత పిజిఆర్ఎస్‌పై కలెక్టర్ సమీక్షిస్తూ ప్రజాసమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నందున, జిల్లాలోని అధికార యంత్రాంగం కూడా అదే దృక్పథంతో వ్యవహరించాలన్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమానికి వస్తున్న అర్జీలలో సుమారు 70 శాతం మేర రెవెన్యూ సంబంధిత అంశాలపైనే వస్తుంటాయని, సంబంధిత రెవెన్యూ అధికారులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత గడువులోపు వచ్చిన అర్జీల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలపై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారు లను ఆదేశించారు. వర్షా కాలం అయినందున సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున, గ్రామ స్థాయిలో సీజనల్ వ్యాధులుపై ప్రత్యేక దృష్టి సారించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, వ్యవసాయ శాఖ జెడి శ్రీనివాసరావు, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, డిఆర్డిఎ పిడి నారాయణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వరరావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొనగా, క్షేత్రస్థాయి నుంచి మునిసిపల్ కమిషనర్లు, డిఎల్.డి.ఓలు, ఎంపిడిఓలు, ఈఓ పిఆర్డిలు, ఎపిఓలు తదితరులు పాల్గొన్నారు.



# రేపు ఎంపి మాగుంట ఒంగోలుకు రాక

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఈనెల 6న ఒంగోలుకు రానున్నట్లు కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 8 గంటలకు నగరంలోని మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10కి ఒంగోలులో స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. 11.30 గంటలకు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 6.30కి ఒంగోలులో కేశవస్వామిపేటలోని శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయంలో జరుగు పవిత్రోత్సవాలలో పాల్గొంటారు. సాయంత్రం 7.30కి మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 7న ఉదయం 8 గంటలకు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10.30కి సంతపేటలోని ఆచార్య రంగా భవనంలో జరుగు ఆచార్య రంగా 125వ జయంతి కార్యక్రమంలో పాల్గొంటారు. 11 గంటల సమయంలో ఒంగోలులో ప్రకాశం భవనంలోని పి.జి.ఆర్ఎస్ సమావేశ మందిరంలో జరుగు ప్రకాశం జిల్లా సమీక్షా మండలి సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. రాత్రి 7 గంటలకు ఒంగోలులో మినీ స్టేడియంలో ఈటీవి, శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ నిర్వహించు కార్తీక దీపోత్సవంలో పాల్గొంటారని తెలియజేశారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 5 నవంబర్ 2025



# టిడిపి కన్వీనర్ వర్సెస్ వైసిపి కన్వీనర్

- **పోట్ల గోవిందుపై దోమకాల వెంకటేశ్వర్లు కౌంటర్**

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల రాజకీయాల్లో మాటల యుద్ధం వేడెక్కింది. అధికార టిడిపీ నాయకత్వం పాలనలో అవినీతి, అక్రమాలు విస్తరించాయని ఆరోపిస్తూ, వైఎస్ఆర్సీపీ మండల పార్టీ అధ్యక్షుడు దోమకాల వెంకటేశ్వర్లు ఘాటుగా స్పందించారు. మంగళవారం పుల్లలచెరువు వైఎస్ఆర్సీపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలు అభివృద్ధి కోసం ఎన్నుకున్న అధికార టిడిపీ పాలనలో అవినీతి మామూలైపోయింది. కూటమి నాయకులు ప్రజలను మోసం చేస్తున్నారు. వైఎస్ఆర్సీపీ ఈ అన్యాయాలపై ప్రజా స్థాయిలో పోరాటం చేస్తుంది అని అన్నారు. అధికార టిడిపీ పాలనలో అభివృద్ధి నిలిచిపోయిందని, కేవలం స్వప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని విమర్శించారు. పుల్లలచెరువు మండలంలో ప్రజా సమస్యలు ఎక్కడా పరిష్కారం కాలేదు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అవుతున్నాయి అని ఆయన మండిపడ్డారు. ప్రతిపక్ష వైఎస్ఆర్సీపీ నాయకత్వం ప్రజలకు అండగా నిలుస్తుందని వెంకటేశ్వర్లు చెప్పారు. ప్రజా అభిప్రాయాలను ఎత్తి చూపుతూ, ప్రతి గ్రామంలో అవినీతి వ్యతిరేక చైతన్యం తెస్తాం అని స్పష్టం చేశారు. కొత్త బిక్షగాడు పొద్దెరుగడు అన్నట్లు పదవి రాగానే ఎగసి పదమాకు గోవిందు. మా ఎమ్మెల్యే చంద్రశేఖర్ నీ విమర్శించే స్తాయి నీదు కాదు. మండల అభివృద్ధి ఏమో దేవుడు ఎరుగు ముందు మీ గ్రామంలో మొన్న తుపాన్ ప్రభావంతో కురిసిన వర్షానికి ఎస్సీ పాలెం లో నడుములు లోతు నీరు నిండింది. కనీసం మీ గ్రామాన్ని అభివృద్ధి చై. నీళ్ళు నిలబడి ఎస్సిపాలెం వాసులు అన్నమో రామచంద్ర



అంటుంటే కనీసం మీరు మీ నాయ కులు పలకరించారా అని ప్రశ్నించారు. మీ ప్రభుత్వ ంలో బెల్టు షాపులు, కల్తీ మద్యం నాయకులు జేబులు నింపుకుంటున్నారు అని ఎత్తిచూపారు. విలేకరుల సమావేశంలో వైసిపి జిల్లా జాయింట్ సెక్రటరీ కోర్లకుంట జానకి రఘు, వైస్ ఎంపీపీ లింగంగుంట్ల రాములు, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ లింగం గుంట్ల ప్రసాద్, బిసీ నాయకులు ఏడుకొండలు, కెవి దినేష్, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు. మండలంలో వైఎస్ఆర్సీపీ – టిడిపీ మధ్య వాగ్వాదాలు ఉధృతమవుతుండగా, ఈ వ్యాఖ్యలతో పుల్లలచెరువు రాజకీయాలు మరింత వేడెక్కినట్టయ్యాయి.



## పాఠశాలలో మాక్ ఎలక్షన్

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో మంగళవారం మాక్ ఎలక్షన్ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో 6 నుండి 8వ తరగతుల విద్యార్థులకూ ఎన్నికల నిర్వహణ, పోలింగ్, ఈవీఎంపై ఓటింగ్ విధానం, కౌంటింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రజాస్వామ్య విలువలు, ఓటు విలువపై అవగాహన కల్పించారు. ఇ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు. కె.. శ్రీనివాసరెడ్డి. ఉపాధ్యాయులు శ్రీలక్ష్మి, కుమార్, షాహిదా బేగం, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.




## జివిఆర్ కాలనీవాసులకు సరుకులు పంపిణీ

బాపట్ల, మేజర్‌న్యూస్: మూలపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని జీవీఆర్ కాలనీ వాసులకు స్థానిక ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు ఆదేశాల మేరకు మంథా తుఫాన్ బాధితులైనటువంటి 28 కుటుంబాల కు మంగళవారం నిత్యవసర వస్తువులను పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రేగులగడ్డ జాన్ బాబు , బెజ్జం బాజీ పాల్గొన్నారు.




## కార్తీక పౌర్ణమి పుణ్య స్థానాలకు అనుమతి లేదు

బాపట్ల మేజర్‌న్యూస్: భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పుణ్యస్నానాలు ఆచరించే పవిత్ర కార్తీక పౌర్ణమి, సూర్యలంక సముద్ర తీరంకు పోలీసు వారు అనుమతి లేదు అని ప్రకటించారు. దీంతో మహిళ భక్తులు స్వాములు, పవిత్ర పుణ్య స్నానాలు చేయడానికి వీలు లేకుండా పోయింది. వరస తుపానులు తీరం లో మట్టి, గోతులు ఏర్పడడంతో పుణ్యస్నానాలు ఆచరించే భక్తులకు అసౌకర్యం కలుగుతుందని ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

## మాజీ సైనికుల సమస్యలపై గళం విప్పిన తాండ్ర



బాపట్ల, మేజర్‌న్యూస్: మాజీ సైనికుల కార్పొరేషన్ ఏర్పాటు, రిజర్వేషన్లు సహాలు సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు విజయవాడలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో తాండ్ర సాంబశివరావు మాజీ సైనికులకు సంబంధించిన పలు అంశాలపై మీడియా మిత్రులతో మాట్లాడారు. ముఖ్యంగా మాజీ సైనికుల కార్పొరేషన్ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం సుముఖత తెలియ జేస్తూ పది కోట్ల రూపాయల నిధులను కూడా ప్రకటించటం సంతోషదాయకమైనప్పటికీ, సంవత్సరం ఆరునెలలు గడుస్తున్నప్పటికీ నేటి వరకు మాజీ సైనికుల కార్పొరేషన్ ఏర్పాటు చేయక పోవటం బాధాకరం అని విచారం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత చాలా కార్పొరేషన్ లు ఏర్పాటు చేసినప్పటికీ, దశాబ్దాలుగా మాజీ సైనికులు ఎదురు చూస్తున్న మాజీ సైనికుల కార్పొరేషన్ మాత్రం మాటలకే పరిమితం అవ్వటం పట్ల మాజీ సైనికులు మరియు మాజీ సైనికుల కుటుంబ సభ్యులు కొంత అసంతృప్తి చెందుతున్నారని తెలియ జేశారు. ఎలాంటి నేర చరిత్ర, ఎలాంటి కేసులు లేని మాజీ సైనికుల నే కార్పొరేషన్ సభ్యులుగా ఎన్నుకోవాలి. రాష్ట్రంలో కొన్ని చోట్ల మాజీ సైనికులపై, మాజీ సైనికుల కుటుంబ సభ్యుల పై జరుగుతున్న దురాగతాలను దాడులను అరికట్టే విదంగా ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలి. దేశ సేవకులైన మాజీ సైనికుల విషయంలో అవసరం అనుకుంటే ప్రత్యేకమైన జిఓను విడుదల చేయాలి. కార్యక్రమంలో స్టేట్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ సూరెడ్డి శివకుమార్ (అడ్వకేట్), గౌరవాధ్యక్షులు అన్నే రామారావు, స్టేట్ కమిటీ ట్రెజరర్ కె ఉమా మహేశ్వర రావు, గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, బాపట్ల అసోసియేషన్ సెక్రెటరీ షేక్ మొయినుద్దీన్, సీనియర్ మాజీ సైనికులు డి వెంకటేశ్వర్లు,తాడివాక రుక్మదరరావు మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## సకాలంలో వైద్యం అందిస్తే శిశుమరణాలు తగ్గిముఖం



చీరాల మేజర్ న్యూస్ శిశువులలో తరచుగా వచ్చే అనారోగ్య సమస్యలను ముందుగా గుర్తించి తగు చర్యలు తీసుకున్నట్లయితే చాలావరకు శిశు మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని గుంటూరు ప్రాంతీయ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శిక్షణా కేంద్ర ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. మాలిని తెలియజేశారు. మంగళవారం బాపట్ల జిల్లా చీరాల పట్టణంలోని మరియమ్మ పేట పాపరాజు తోట , వైకుంటపురంలో ఆరోగ్య కేంద్రాలను ఆమె సందర్శించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై బాలింతలను అడిగి తెలుసుకున్నారు .ఎక్కువగా ప్రసవమైనటువంటి మొదటి ఏడు రోజుల్లోపు అధికంగా శిశు మరణాలు జరుగుతున్నాయని కాబట్టి సిబ్బంది మొదటి ఏడూ రోజులు తగు జాగ్రత్తలు తీసుకున్నట్లయితే వీటిని తగ్గించవచ్చని తెలియజేశారు. అలాగే శ్వాసకోశ వ్యాధులు డయే రియా పోషకాహార లోపం లోపాలను అధిగమించడంలో వైద్య సిబ్బంది కి తగు సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సిహెచ్ నాగేశ్వరరావు, కే చంద్రశేఖర్,వివి శ్రీరామ్మూర్తి, శివ సామి రెడ్డి,ఎస్ రమణారావు ,వి.రేణుక చింతారావు బాబు,,సౌరమ్మ,మధు మూర్తి పి .హెచ్ .సి.వైద్యాధికారులు డాక్టర్ శిరీష డాక్టర్ ఎస్ ప్రణయ్ డాక్టర్ వై. యాకోబు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్లను స్వచ్ఛందంగా శుభ్రం చేసిన కాలనీవాసులు



చిన్నగంజాం మేజర్ న్యూస్ వారంతా ఓ కాలనీ వాసులు చేయి చేయి కలిపారు. ఎప్పాటినుండో అపరిశుభ్రంగా, అడ్డంగా వున్న రోడ్డును చిల్ల చేట్లు తొలగించి,చేత్తను స్వంచ్ఛందంగా ఏరివేసి నలుగురికి ఆదర్శమయ్యారు. వివరాలోకి వేలితే మండలంలోని మున్నంవారిపాలెం రాజమతాకాలనికి వేళ్ళే రోడ్డ పిచ్చి చేట్లు,ముళ్ళ కంపలతో వుండటంతో పోగడ్త నాగరాజు ఆద్వర్యంలో కాలనీకి చెందిన యువతి,యువకులు రోడ్డును బాగుచేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. సదరు ఇ కార్యక్రమనికి మండల ఎంపిడిఓ కె. ధనలక్ష్మి,గ్రామ కార్యదర్శి సునీత పర్యవేక్షణ చేసారు.





## వరిలో ఉల్లికోడు నివారణ చర్యలు తీసుకోవాలి

అద్దంకి మేజర్‌న్యూస్: వరిలో ఉల్లికోడు నివారణ చర్యలు తీసుకోవాలని అద్దంకి సహాయ వ్యవసాయ సంచాలకులు బి ఎఫ్రాయిము తెలిపారు. ధర్మవరం మరియు శంఖవరప్పాడు గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగం గా వ్యవసాయాధికారి కొ్రపాటి వెంకటకృష్ణ తో పాటు వరి పంట ను పరిశీలించారు. కార్యక్రమం లో మండల వ్యవసాయాధికారి కొ్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ వరి లో ఉల్లికోడు నివారణ కొరకు ఫిప్రోనిల్ 50శాతం ఈ సి ఎకరాకు 400 ఎం. ఎల్. పిచికారీ చేసుకోవాలని సూచించారు. తుఫాన్ తరువాత ఉల్లికోడు ప్రభావం ఎక్కువ గా కనిపిస్తుందని నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. తుఫాను కారణంగా నష్టపోయిన రైతులు జాబితా అన్ని రైతు సేవా కేంద్రాలలో సామాజిక తనిఖీ కొరకు ప్రదర్శించామని రైతులు తమ పేర్లు సరి చూసుకోవాలని సూచించారు. కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయ కులు శేషయ్య, ఖాజాబీ ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు పాల్గొన్నారు.



## వాహనాలకు సంబంధించి పత్రాలు ఉంచుకోవాలి

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: వాహన యజమానులు వాహనాలకు సంబంధించిన పత్రాలను బండిలోనే ఉంచుకోవాలని చందోలు ఎస్సై శివకుమార్ తెలిపారు. రేపల్లె – బాపట్ల చందొలు జాతీయ రహదారిలో మంగళవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివకుమార్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్, డీఎస్పీ రామాంజనేయులు, సీఐ హరికృష్ణ ఆదేశాల మేరకు ప్రతిరోజు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. సరైన పత్రాలు లేకుండా వాహనాలను నడిపే వారికి అవగాహన కల్పించడంతోపాటు అపరధ రుసుం విధిస్తున్నామన్నారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఏదైనా ప్రమాదం జరిగిన సమయంలో హెల్మెట్ తలకు గాయాలు కాకుండా కాపాడుతుందన్నారు. కారు నడిపేవారు సీటు బెల్టు ధరించాలని అధికారులు తెలిపే సూచనలను చులకనగా చూడకుండా బాధ్యతగా సూచనలు స్వీకరిం చడం ద్వారా ప్రమాదాలు జరిగినప్పుడు సీట్ బెల్ట్, హెల్మెట్ ప్రాణానికి అం డగా నిలబడతాయన్నారు. తల్లితండ్రులు ప్రధానంగా మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని మైనర్లు వాహనాలు తోలుతూ ఏదైనా ప్రమాదాలు గురైతే తల్లిదండ్రులపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## మండలస్థాయి చెకుముకి ప్రతిభా పరీక్షలు

అద్దంకి, మేజర్‌న్యూస్: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి సంబరాలలో భాగంగా పాఠశాల స్థాయిలో విజేతలైన వారికి నిర్వహించే మండలస్థాయి చెకుముకి ప్రతిభా పరీక్ష ను ఉన్నత పాఠశాల కాకానిపాలెం నందు మంగళవారం నిర్వహించారు. అద్దంకి మండల విద్యాశాఖ అధికారి కె.వి. శ్రీనివాసరావు ప్రతిభా పరీక్ష పత్రాలను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు సైన్సు కు సంబంధించిన విషయాలను బోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యన్.సి.హెచ్. గురవయ్య, జె.వి.వి. డివిజన్ బాధ్యులు బి.వి.రత్నం, జె.వి.వి. మండల బాధ్యులు బి.చంద్రశేఖర రావు యల్.శ్రీనివాసరావు, ఎ.యస్.ఆర్. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. మండల స్థాయి పరీక్ష కు పది పాఠశాలల నుండి 12 జట్లు పాల్గొన్నారు. వీరిలో పట్టణ ప్రవేటు పాఠశాలల విభాగంలో యస్.టి. జోసఫ్ ఉన్నత పాఠశాల 32 మార్కులతో ప్రథమ స్థానం పొందగా, పట్టణ ప్రభుత్వ పాఠశాలల విభాగంలో శ్రీ ప్రకాశం బాలికల ఉన్నత పాఠశాల 25 మార్కులతోను ప్రథమ స్థానం లోనూ, గ్రామీణ ప్రభుత్వ పాఠశాలల విభాగంలో చక్రాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 24 మార్కులతో ప్రథమ స్థానం పొందడం జరిగింది. వీరందరూ జిల్లా స్థాయిలో జరిగే చెకుముకి ప్రతిభా పరీక్ష కు హాజరు కావలసి ఉంటుందన్నారు.



## వైసిపి కోటి సంతకాల సేకరణ

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు దోర్నాల మండల కేంద్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా ఆ ఉత్తర్వులను వెనువెంటనే రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం, నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా దోర్నాలలోని పెట్రోల్ బంక్ దగ్గర గడప గడపకి వెళ్లి సంతకాలు సేకరణలో చల్లా వెంకట్ రెడ్డి, యెదుల పేరారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## 6న మండల టిడిపి కార్యాలయం ప్రారంభం

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం బస్టాండు సమీపంలో నూతనంగా మండల టిడిపి కార్యాలయం ఈనెల 6వతేదీ శుక్రవారం మధ్యాహ్నం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రారంభిస్తారని మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్ తెలిపారు. ప్రారంభించనున్న మండల టిడిపి కార్యాలయాన్ని మండల టిడిపి మాజీ అధ్యక్షుడు, రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతనాల సలహామండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, పలువురు నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు అందుబాటులో ఉండేలా సమావేశాలు నిర్వహించుకునేందుకు వీలుగా టిడిపి కార్యాలయం ఆధునీకరించినట్లు శుక్రవారం ఎమ్మెల్యే ఉగ్ర చేతులమీదుగా ప్రారంభించనున్న టిడిపి కార్యాలయం ప్రారంభానికి మండలంలోని తెలుగుదేశం ప్రజాప్రతినిధులు నాయకులు అభిమానులు అదేవిధంగా ఎన్డీఏ కూటమి నాయకులు ప్రతిఒక్కరు పాల్గొనాలని మండల టీడీపీ అధ్యక్షుడు బొబ్బూరి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

దర్శి, మేజర్‌న్యూస్: రికవరీ ఏజెంట్లు బ్యాంక్ మిత్రాలు చట్టానికి లోబడి పని చేయాలని అతిక్రమిస్తే చర్యలు తప్పవని డిఎస్పి లక్ష్మీనారాయణ హెచ్చరించారు. పట్టణంలోని పిజిఎన్ కాంప్లెక్స్ నందు, దర్శి సబ్ డివిజన్ పరిధిలోని రికవరీ ఏజెంట్స్, ఆధార్ అనేబుల్ పేమెంట్ సిస్టం నిర్వహించే వారికి దర్శిలోని దర్శి డి.ఎస్.పి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా డి.ఎస్.పి మాట్లాడుతూ ముఖ్యంగా ఎజెంట్లు ఏమి చేయాలి, ఏమి చేయకూడదు అనే విషయాలను గురించి క్షుణ్ణంగా వివరించారు. రికవరీ ఏజెంట్లు డబ్బు వసూలు సమయంలో అసభ్యంగా ప్రవర్తించకూడదని ఇళ్ల వద్దకు వెళ్లి గొడవలు చేయటం గాని భౌతిక దాడులకు పాల్పడిన గాని చర్యలు తీసుకుంటామన్నారు. బ్యాంకు మిత్రాలు నగదు విత్ డ్రా, జమ చేసేట్టప్పుడు గాని నగదు బదిలీ చేసేటప్పుడు గాని అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవని డీఎస్పీ లక్ష్మీనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో దరిశి, పొదిలి త్రిపురాంతకం సిఐలు వై.రామారావు, రాజేష్, హసన్, పోలీసు అధికారులు రికవరీ ఏజెంట్స్ , బి.సి మిత్రాలు పాల్గొన్నారు.

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేత

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో విద్యుత్ లైను మరమ్మత్తులు, విద్యుత్ పరివర్తకముల సిట్టింగ్ వర్కులు కారణంగా టౌన్ 1, టౌన్ 3 ఫీడర్లలో విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని పట్టణ ఏఈ పవన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు కందుకూరు రోడ్డు చెప్పుల బజార్, నక్కలతిప్ప, గార్లపేట బస్టాండ్, గార్లపేట రోడ్డు, రామయ్య నాయుడు హాస్పిటల్, ఎంపిడిఓ ఆఫీస్, ఇందిరా కాలనీ, ఎన్జీఓ కాలనీ, సాయిబాబా గుడి తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# జల దిగ్బంధంలో చెన్నపాలెం చెంచుగూడెం





పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పుల్లల చెరువు మండలంలోని గారపెంట పంచాయతీ పరిధిలోని చెన్నపాలెం గిరిజన చెంచు గూడెం గత వారంలో కురిసిన వర్షానికి జలప్రళయంలో చిక్కుకుంది. గూడెంను అనుకూని పెద్ద కుంట ఉండడంతో తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షంతో గూడెం చుట్టూ నీరు నిల్వై రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. గ్రామస్తులు నిత్యావసర వస్తువులు దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పిల్లలతో సహా వృద్ధులు ఆహారం, మందులు దొరకక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ కుంటలోనే గూడెంలోకి ప్రధాన దారి మార్గం కావడంతో చుట్టూ నీరు చేరి బయటకు రావడానికి మార్గమే లేదు అని గూడెవాసులు వాపోతున్నారు. స్థానికులు అధికా రులను పలుమార్లు సమాచారం ఇచ్చినా, ఇంకా ఎటువంటి సహాయం అందకపోవడంతో ఆగ్రహం వ్యక్తమవుతోంది.ప్రజల ప్రాణాలు ముప్పులో ఉన్నా స్పందన లేకపోవడం పట్ల మండలస్థాయి అధికా రులు వెంటనే చర్యలు తీసుకోవాలనే డిమాండ్ చేస్తున్నారు. దాదాపు ఇరవై పైన కుటుంబాలు నివసిస్తున్న ఈ గూడెంలో వృద్ధులు, చిన్నారులు, మహిళలు నీటి ముప్పుతో భయబ్రాంతులకు గురవు తున్నారు. బయటకు అడుగుపెట్టే దారి లేదు ఆహా రం లేక, నీరు కూడా మురికిగా మారిపోయింది అని స్థానిక చెంచు యువకులు బాధతో చెబుతున్నా డు.

### ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం

తుఫాన్ తీవ్రత తెలిసినా ఇప్పటికీ అధికారులు ఎటువంటి సహాయక చర్యలు చేపట్టకపోవడం పట్ల ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. వర్షం నిలవక పోతే ప్రాణాలు నిలిచేవి కావని గూడెవాసులు చెబుతున్నారు. చిన్నారులకు జ్వరాల తలెత్తుతున్నాయి.

### గూడెం వాసులు- బతికే ఆశతో మేము ఎదురుచూస్తున్నాం

గూడెం చుట్టూ నీరు నిలిచి ఉండడంతో ఎక్కడికి వెళ్లడానికి వీలు లేకుండా పోయింది.కొంత మంది ప్రాణాలకు తెగించి ఆ కుంటలో నుంచి బయటకు వచ్చి గారపెంట, పుల్లలచెరువు గ్రామాలలో నిత్యావసర వస్తువులను కొనుగోలు చేసుకుని వస్తున్నారని వారు తెలిపారు.ప్రభుత్వ అధికారులు స్పందించి సత్వరమే చర్యలు చేపట్టి కుంటలో నీరు బయటకు పంపి గూడెం వాసులను ఆదుకోవాలని గూడెంలోకి దారి మార్గం వేయాలని ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు.

## ప్రజలతో పోలీసులు ఫ్రెండ్లీగా మెలగాలి



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా పోలీసు అధికారులు మంగళవారం సాయంత్రం జిల్లా వ్యాప్తంగా తమ తమ పరిధిలో ని ప్రాంతాల్లో విజిబుల్ పోలీసింగ్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ప్రజల్లో భద్రతా భావన పెంపొందించడం, నేరాలను అరికట్టడం, శాంతి భద్రతలను పరిరక్షించడమే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పోలీస్ అధికారులు తెలిపారు. విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమంలో ముఖ్యమైన కూడళ్ళు, రహదారులు, బస్టాండ్లు, మార్కెట్లు, రైల్వే స్టేషన్లు, ప్రజలు అధికంగా చేరుకునే ప్రదేశాల్లో పోలీసులు పర్యటించారు. ప్రజలతో మమేకమై రోడ్డు భద్రతా నియమాల గురించి, హెల్మెట్ ధారణ, సీట్ బెల్ట్ వలన కలిగే ప్రయోజనాల గురించి, ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాలు, సైబర్ నేరాలు జరుగుతున్న విధానం గురించి వివరించి వాటి భారిన పడకుండా ఏ విధంగా అప్రమత్తంగా వ్యవహరించాలో ప్రజలకు అవగాహన కల్పించారు. వాహన తనిఖీలు నిర్వహించి, నిబంధనలు పాటించని వాహన దారులకు చలానాలు విధించారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్ మాట్లాడుతూ, పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ ప్రజల భద్రత కోసం కట్టుబడి ఉంటుందని తెలిపారు. ప్రతి పోలీసు అధికారి ప్రజల మధ్య ప్రత్యక్షంగా మమేకమై ఉండడం ద్వారా నేరాలను తగ్గించడం, శాంతి భద్రతలను పరిరక్షించడం సాధ్యమవుతుం దన్నారు. నేరాలను కట్టడి చేయడానికి ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమన్నారు. తమ పరిస రాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నా, లేదా అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నా వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు లేదా డయల్ 112 టోల్-ఫ్రీ నం బర్‌కు కాల్ చేసి సమా చారం ఇవ్వాలని సూచి ంచారు. ప్రజలు తమ భద్రత కోసం 112 టోల్-ఫ్రీ నంబర్ సేవలను వినియోగించుకో వాలని, ఎలాంటి అత్యవసర పరిస్థితి వచ్చినా తక్షణ సహాయం అందించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.




## మాదకద్రవ్యాలపై అవగాహన

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మాదకద్రవ్యాల జోలికి వెళ్లకుండా ప్రశాంత జీవనం సాగించడమే గొప్ప విజయమని గ్రామస్తులకు చందోలు ఎస్సై మర్రి వెంకట శివ కుమార్ యాదవ్ అవగాహన కల్పించారు. మంగళవారం చందోలు గ్రామ ప్రజలకు ఎస్పి ఉమామహేశ్వర్,డీఎస్పీ రామాంజనేయులు, సర్కిల్ సీఐ హరికృష్ణ ఆదేశాల మేరకు గ్రామస్తులకు మాదకద్రవ్యాల నివారణకు అవగాహన కల్పించటం జరుగుతుందని గ్రామస్తులకు తెలిపారు. డ్రగ్స్ గంజాయి అటువంటివి గ్రామంలో ఎవరైనా అమ్మిన వారిపై కఠిన చర్యలు తప్పవంటూ మన జీవితంలో అటువంటి మాదకద్రవ్యాల వల్ల యువకులు, కుటుంబ సభ్యులు దీనికి బానిసలై సమాజంలో చెడ్డ పనులకు దారితీస్తాయి వీటివల్ల నేరాలు చేయడానికి దారితీస్తుంది వీటిని సంబంధించి మీ చుట్టుపక్కల ప్రాంతంలో సమాజంలో ఇవి అమ్మిన ఎవరన్నా బానిసలై సేవిస్తున్న వెంటనే పోలీసులకు సహకరించి వారి సమాచారం తెలియజేయాలని కోరారు. చెందోలు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# సైన్స్ సంబరాల్లో సత్తాచాటిన ఎస్‌బిఎన్‌ఆర్‌ఎం





కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలో జరిగిన చెకుముకి సైన్స్ సంబరాలలో స్థానిక ఎస్బిఎన్ఆర్ఎం పాఠశాల విద్యార్థులు తమ సత్తాను చాటి ప్రథమ, ద్వితీయ స్థానాలను పొంది జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికయ్యారు. సందర్భంగా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ బంధుగుల నారాయణమ్మ, హెడ్మాస్టర్ సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ రేవతిలు ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ పోటీలలో ప్రథమ స్థానంలో ఛాయా,చరణ్,భావన బృంద ఎంపిక కాగా, ద్వితీయ స్థానంలో సాత్విక్, హనుమాన్ సుబ్రహ్మణ్యం, ఇందు లు ఎంపికయ్యారు. మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించు కోవాలన్నారు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంచి శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరారు. ఎంఇఓ 2 బొర్రా వెంకటరత్నం మాట్లాడుతూ భవిష్యత్తు అంతా బాలలదేనని మూఢనమ్మకాలను వదిలిపెట్టి,విజ్ఞాన శాస్త్ర ప్రపంచంలో ముందుకు సాగాలని అన్నారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయులు కె శివ నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అందరూ నిరంతరం విజ్ఞాన అన్వేషణలో ఉండాలని, మన చుట్టూ జరుగుతున్న అంశాల్ని గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు 10 టీములు గా పాల్గొన్నారు. ప్రతిభ పరీక్ష అనంతరం జిల్లా స్థాయికి రెండు టీములను ఎంపిక చేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాల నుంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కొమరోలు, ప్రైవేటు పాఠశాలల నుంచి ఎస్‌బిఎన్‌ఆర్‌యం హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు అబ్బూరి అల్లూరయ్య, మండల కార్యదర్శి బి.ఈశ్వర్ కుమార్, జెవివి జిల్లా కార్యదర్శి ఎ.విశ్వరూపం, కోశాధికారి ఎం.సత్యం, వివిధ పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు .మండల స్థాయికి విచ్చేసిన వచ్చిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను, సర్టిఫికెట్లు జెవివి మండల అధ్యక్షులు అబ్బూరి అల్లూరయ్య, కార్యదర్శి బి.ఈశ్వర్ కుమార్ అందజేశారు.

# తుపాను బాధితులకు సాయం అందించాలి: కరణం వెంకటేష్



వేటపాలెం, మేజర్‌న్యూస్: మోంతా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలతో పాటు చేనేతల మగ్గాల నిలిచిన వర్షపు నీటిని బాపట్ల జిల్లా చీరాల వైయస్ఆర్సీపీ ఇంచార్జి కరణం వెంకటేష్ పరిశీలించారు. మంగళవారం వేటపాలెం మండలంలోని పందిళ్ళపల్లి లో నీట మునిగిన పంట పొలాలను వైసీపీ నాయకులు ఆ ప్రాంత రైతులుతో కలిసి పరిశీలించారు రైతులు అన్ని విధాలుగా అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అనంతరం దేశాయిపేట పంచాయతీలోని విఘ్నేశ్వర కాలనీలో పర్యటించిన కరణం వెంకటేష్ వరద ముంపుతో నేతన్న లు నేతనేసే మగ్గం గుంటలోకి చేరిన నీటిని పరిశీలించారు. చేనేత కార్మికులు తమని ఆదుకోవాలని వెంకటేష్ కు విజ్ఞప్తి చేశారు. చేనేతలకు అండగా ఉంటానని వెంకటేష్ హామీ ఇచ్చారు. పంచాయతీలలో పారిశుధ్యం అద్వానంగా పారిశుద్ధ్యం అద్వానంగా ఉన్న ప్రాంతాలను వెంకటేష్ కు గ్రామస్తులు చూపించారు. తక్షణమే అధికారుల స్పందించి పారిశుద్ధ్య పనులను నిర్వహించి ప్రజలను రోగాల బారిన పడకుండా కాపాడాలనిఅయన కోరారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్ మాట్లాడుతూ చీరాల నియోజకవర్గ వ్యాప్తంగా తుఫానుప్రభావంతో కొన్నివేల ఎకరాలలో పంట నష్టం వాటిల్లిందని రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం చీరాల రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో పంటలు నష్టపోయిన రైతులను, వర్షపు నీటితో జీవనం సాగక అల్లాడుతున్న నేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు కు కరణం వెంకటేష్, వైయస్సార్సీపి రైతు విభాగం, చేనేత నాయకులు, పార్టీ నాయకులతో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్ మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని పార్టీలకు అతీతంగా రైతుల పట్ల వివక్షత చూపకుండా ప్రతి రైతుకు, నేతన్నలకు ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో చీరాల నియోజకవర్గ వైఎస్ఆర్సిపి రైతు విభాగం నాయకులు కావూరి రమణారెడ్డి,పార్టీ నాయకులు రాఘవ,బొడ్డు సుబ్బారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జైసన్ బాబు, పలు విభాగాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి పుణ్యస్నానాలకు అనుమతి లేదు



చీరాల, మేజర్‌న్యూస్: తుఫాను ప్రభావంతో చీరాల తీర ప్రాంతం అతలాకుతలంగా మారింది. దీనితో రహదారులు కోతకు గురయ్యాయి. ఇప్పటికే చీరాల సముద్ర తీరాల లో సముద్ర స్నానాలకు అనుమతి నిరాకరిస్తూ అధికారులు బీచ్ లను మూసివేశారు. సముద్రం లోకి స్నానాలకు ఎవరిని వెళ్ళనీయకుండా పోలీసులు బందోబస్తూ నిర్వహిస్తున్నారు. చీరాల మండలం వాడరేవు, రామాపురం, కటారివారి పాలెం, పొట్టిసుబ్బయ్య పాలెం ప్రాంతాల్లోని సముద్రాల తీరం ఒడ్డున పర్యాటకులకు, కార్తీక స్నానాలను ఆచరించేందుకు అనుమతి లేదంటూ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా సముద్రంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు వచ్చే భక్తులు గమనించగలరని మరికొన్ని రోజులు ఈ ఆంక్షలు కొనసాగుతాయని చీరాల డిఎస్పి ఎండి మొయిన్ తెలిపారు.





## అకాల వర్షానికి జలదిగ్బంధంలో గణపవరం

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలో మధ్యాహ్నం త్రిపురాంతకం గణపవరం గ్రామాల మధ్య ఉన్న దయ్య పు వాగు ఉదృతంగా నీటి ప్రవాహంతో రాకపోకలు స్తంభింపజేసింది అదేవిధంగా గణపవరం గ్రామంలో ఊరు వెలుపలగల కుమ్మరి గుంత మంగళివారి తోట నుండి నీరు ఉధృతంగా గ్రామ వీధుల్లో కుంటలు తలపింపజేసే విధంగా



ప్రవహించాయి దీంతో గ్రామంలోని వీధులన్నీ జలమయమై రహదారులు కొట్టుకుపోయాయి. ఈ విధంగా జరగడం వల్ల గ్రామ ప్రజలు వీధుల్లో తిరిగే అవకాశం లేక నానా ఇబ్బందులు పడ్డారు. ఈ విషయంలో ప్రభుత్వ సంబంధిత అధికారులు నాయకులు స్పందించి తగిన చొరవ తీసుకొని నిధులు మంజూరు చేసి కొట్టుకుపోయిన రహదారులను మరమ్మతు చేసి గ్రామంలోని ప్రజలకు సౌకర్యం కల్పించాలని గ్రామ ప్రజలు ప్రభుత్వానికి నాయకులకు, అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.



## చెకుముకి టాలెంట్ పరీక్షల నిర్వాహణ అభినందనీయం

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు చెకుముకి టాలెంట్ పరీక్షలు దోహదపడతాయని ఎంఇఓ ఆర్.కొండారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో కెజిబివి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్ధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబవరం హైస్కూలు విద్యార్ధులు సిద్దిక్, సంతోష్, గిరీష్ ప్రథమ స్థానంలో శీలంవారిపల్లె కెవియన్ యల్ హైస్కూలు విద్యార్థులు ద్వితీయస్థానం పెదరాజు పాలెం హైస్కూలు విద్యార్ధులు తృతీయస్థానంలో రాణించారు. ఈ సందర్భంగా విద్యార్ధులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ కొండారెడ్డి, ప్రధానోపాధ్యాయు రాలు షేక్ ఖాదరున్నీసాబేగం, జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు షేక్ గౌస్ బాషా, జె.వెంకటరావు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ రాజకీయ డైవర్షన్



రేపల్లె, మేజర్‌న్యూస్: సమాజంలో ప్రజాస్వామ్య విలువలు కాపాడాల్సిన ఈ కాలంలో కల్తీ మద్యానికి సంబంధించి ఏ ప్రమేయమూ లేని మాజీ మంత్రి జోగి రమేష్ ని అక్రమంగా అరెస్ట్ చేయడం తీవ్రంగా ఖండించదగిన చర్య ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యగా మేము భావిస్తున్నాము అని వైయస్సార్ పార్టీ రాష్ట్ర ఎంప్లాయిస్ పెన్షనర్ల విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ వుయ్యూరు సూర్యనారాయణ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం బీసీ నాయకుడైన జోగి రమేష్ ని ఆయన కుటుంబాన్ని దురుద్దేశపూర్వకంగా ఇరికించడం ప్రజాస్వామ్య సూత్రాలకు, రాజ్యాంగ విలువలకు వ్యతిరేకం అన్నారు. స్వయంగా సీబీఐ దర్యాప్తు కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన పరిస్థితిలో, విచారణ ప్రారంభంకాకముందే ఆయనను అరెస్ట్ చేయడం న్యాయపరమైన ప్రక్రియకు విరుద్ధం అన్నారు. కాశిబుగ్గ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో జరిగిన తొక్కిసలాటలో నిరపరాధులు ప్రాణాలు కోల్పోవడం, అలాగే మోంథా తుపాన్ సహాయక కార్యక్రమాల్లో ప్రభుత్వ వైఫల్యం ఈ రెండు అంశాలనుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే చంద్రబాబు ప్రభుత్వం ఈ అరెస్ట్‌ను రాజకీయ డైవర్షన్‌గా ఉపయోగిస్తోందని ఆరోపించారు. రాజ్యాంగ విలువలు బీసీలపై అన్యాయ అక్రమ కేసులు మహానుభావుడు డా. బి.ఆర్. అంబేద్కర్ రూపకల్పన చేసిన రాజ్యాంగం, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి విలువలపై ఆధారపడి ఉంది. కానీ ప్రస్తుత ప్రభుత్వం బీసీ, ఎస్సీ వర్గాల నాయకులను అణచివేయడం తప్పుడు ఆరోపణలతో ఇరికించడం ద్వారా ఈ విలువలను ధ్వంసం చేస్తోందన్నారు. రాజకీయ ప్రతీకారంతో బీసీ నాయకుడైన జోగి రమేష్ ను అరెస్ట్ చేయడం, రాష్ట్రంలోని సామాజిక న్యాయాన్ని దెబ్బతీయడమే కాకుండా పేదల వెనుకబడిన వర్గాల మనోభావాలను దెబ్బతీస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడే బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందని గుర్తుచేసుకుంటూ మేము ప్రభుత్వాన్ని తక్షణమే జోగి రమేష్ ని విడుదల చేయమని ఈ అక్రమ చర్యపై న్యాయపరమైన విచారణ చేపట్టమని విజ్ఞప్తి చేస్తున్నాము అన్నారు.


## కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన వైసిపి

- చట్టం ఎవరికి చుట్టం కాదు అందరికీ అతీతమే
- అమర్నాథ్ గౌడ్‌ను సజీవ దహనం చేసినప్పుడు వైసీపీ నేతలు నిద్రపోతున్నారా



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: వైసీపీ నేతలు నకిలీ మద్యం తయారుచేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారని మండల టిడిపి మాజీ అధ్యక్షులు సోమే పల్లి శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. వైసీపీ నేతలు అసత్య ప్రచారాలు చేయటమే పనిగా పెట్టుకున్నారని ఆయన అన్నారు నకిలీ మద్యం తయారు చేసిన కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ ను పోలీసులు అరెస్టు చేస్తే దీనికి కుల రాజకీయాలు చేయటం సైకో వైసీపీకే చెల్లిందని ఆయన అన్నారు. బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గం లోని రాజోలు గ్రామానికి చెందిన అమర్నాథ్ గౌడ్ అనే 14 ఏళ్ల బాలుడు తన అక్కని ఏడిపించారని ప్రశ్నించగా అతనిపై పెట్రోల్ పోసి సజీవ దహనం చేశారని, అప్పుడు మాట్లాడని వైసీపీ నేతలు నకిలీ మద్యం తయారు చేసి వేలాది మంది ప్రాణాలతో చలగాటమాడిన మాజీ మంత్రి రమేష్‌ను అరెస్ట్ చేస్తే కుల రాజకీయాలు చేస్తున్నారని సోమేపల్లి శ్రీను అన్నారు చట్టానికి ఎవరో చుట్టాలు కాదని అందరికీ చట్టం అతీతమేనని అన్నారు. చంద్రబాబు నాయుడు ఇంటిపై జోగి రమేష్ దాడి చేస్తే ఎందుకు మాట్లాడ లేదని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా కుల రాజకీయాలు శవ రాజకీయాలు వైసీపీ నేతలు మానుకోవాలని సోమేపల్లి శ్రీనివాసరావు హితావు పలికారు.

## ఉద్యోగాలన్నిటిలో ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైంది: ఎంఈవో



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఉద్యోగాలన్నిటిలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని మండల విద్యాశాఖ అధికారి బత్తుల నాగేంద్ర వదన్ పేర్కొన్నారు. మండలం కేంద్రమైన కే.బిట్రగుంట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయునిగా చేపడుతున్న కే.డానియల్ పదవీ విరమణ సభ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారులు బి.నాగేంద్ర వదన్, డి.శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ పదవి విరమణ చేపడుతున్న డేనియరు పాఠశాలలో ఎక్కడ విధులు చేపట్టిన మంచి పేరు ప్రతిష్టలు పొందాలని మరోసారి గుర్తు చేశారు. ప్రధానంగా నిబంధత కు నిజా యితీకి మరుపేరని ఉపాధ్యాయ వృత్తికి వన్నెతె చ్చిన ఉపాధ్యాయుడు డానియరని మరోసారి గుర్తు చేశారు. అయితే పదవీ విరమణ చేపడు తున్న డేనియల్ బాల్య స్నేహితులు కృపారావు డేనియల్‌కు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజమన్నారు. అయితే డేనియరు తన స్నేహితుడు ప్రభుత్వ ఉద్యోగి పొందిన తరువాత తనకు సమయానికి పాఠశాలకి వెళ్లడం తప్ప ఎవరి చేత మాట అనిపించుకునే వ్యక్తి కాదని మరోసారి గుర్తు చేశారు. ఎక్కడ చేసిన మంచి పేరు ప్రతిష్టలు పొందారన్నారు ఆ పాఠశాలలో గ్రామస్తులతో అందరి మన్నలను పొందాల న్నారు. అనంతరం సన్మానం గ్రహీత పదవీ విరమణ చేపడుతున్న డేనియల్‌కు ఘనంగా శాలువతో సత్కరిం చారు. ఈ వేడుకల్లో అజయ్ కుమార్ రాజు, కసుకుర్తి మోహన్, కొమ్ము కుప్పారావు, బొనిగల భాను రాజు, దేవరపల్లి చంద్ర, ఉపాధ్యాయులు మట్టికుంట మహేశ్వరరావు, డేవిడ్ పాల్గొన్నారు.




## వృత్తి విద్యా నైపుణ్య పోటీలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో వృత్తి విద్య నైపుణ్య పోటీలు జరిగాయి ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి పోలా నాగభూషణ్ రెడ్డి, ముఖ్య అతిథిగా ఎంఈఓ 1 నల్లబోతుల అశ్విని కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయులు పోలా నాగభూషణ్ రెడ్డి మాట్లాడుతూ వృత్తి విద్యా నైపుణ్యాలునేర్చుకోవడం వల్ల జీవితంలో ఎవరిపై ఆధారపడకుండా జీవించవచ్చుని, పది మందికి ఉపాధి కల్పించవచ్చుని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ని విద్యార్థినీలకు వృత్తి విద్య నైపుణ్య పోటీలు నిర్వహించారు. ఐటీ లోని సోలార్ కమ్యూనికేషన్ ప్రాజెక్ట్ విభాగంలో మౌనిక, శశికళ, హేమలత, షాహిస్తా, ఆసిఫా కౌసర్,అర్షియా సుల్తానా సమీరా, బ్యూటీ అండ్ వెల్నెస్ విభాగంలో హిమబిందు, సిహెచ్. హరిప్రియ, ఎస్కే.జీనత్, జి. లక్ష్మీ మాధురి, ఎస్కే మస్తాన్ బి, అపారెల్ మేడప్స్ అండ్ ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ విభాగంలో జె.నాగమణి డి.కాశమ్మ డి.పావని జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ఒకేషనల్ ఇనస్ట్రక్టర్స్ షేక్ హసీనా, ఎస్. ప్రియాంక, కె.అనూష తెలియజేశారు ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎల్.సగీర్ ఎస్కే.సుభాన్ ,రమాదేవి, శోభన్ బాబు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# కంది, అలసంద పంటలను పరిశీలించిన వ్యవసాయశాఖ అధికారి




పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలో రైతుల సాగుచేసిన కంది, అలసంద పంటలను వ్యవసాయ శాఖ అధికారి దేవి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. మంగళవారం మండలంలోని కంబాలపాడు, నందిపాలెం గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం సాగులో ఉన్న కంది పంటలో అక్కడక్కడ వెర్రి తెగులు లక్షణాలు లేత ఆకుల మీద గమనించడమైనదని ఈ తెగులు నల్లి ద్వారా వ్యాప్తి చెందుతుందని చెప్పారు.ముందు జాగ్రత్త గా నివారణకు కొరకు రైతు సోదరులు అందరూ ప్రోప్రగైట్ (ఓమైట్ )అనే మందును 2 ఎం ఎల్ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసి నివారించవచ్చునని తెలిపారు. అలాగే శనగ పచ్చ, పురుగును నివారణకు ఎకరానికి 10 చొప్పున లింగాకర్షకబుట్టలు పంట కంటే ఒక అడుగు ఎత్తులో అమర్చుకోవడం వలన మగరెక్కల పురుగులను ఆకర్షించడం ద్వారా పురుగు ఉధృతి తగ్గించవచ్చును అదేవిధంగా పురుగులను తినే పక్షులు వాలటానికి వీలుగా పంగల కర్రలను పెట్టడం వలన వీటిపై పక్షులు కూర్చొని పొలంలో పురుగులను తింటాయన్నారు. పురుగుల ఉధృతి ఎక్కువగా గమనించిన వెంటనే వేప నూనె 500 ఎంఎల్ తో పాటు క్లోరి ఫైరిఫాస్ 500 ఎంఎల్ లేదా నోవల్యూరాన్ ఎంఎల్ లేదా ఫ్లూ బెండమైడ్ 20% డబ్ల్యూ జి 40 గ్రాములు లేదా ఎమామెక్టిన్ బెంజోయేట్ 80గ్రాములు ఒక ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి మందును మార్చి మార్చి వారానికి ఒక సారి పిచికారి చేసి నివారించాలని కోరారు.బ్లాక్ బర్లి పొగాకు సాగును ఈ ఖరీఫ్ మరియు రబీ 2025-26 సీజన్లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సాగును నిషేదిస్తూ జీవో విడుదల చేయడం జరిగిందని, రైతులెవరు బ్లాక్ బర్లీ పొగాకు సాగు చేయవద్దని సూచించారు. అలాగే వైట్ బర్లీ సాగుచేసేటువంటి రైతులందరూ ముందస్తుగా సంబంధిత కంపెనీ వారిని సంప్రదించి సాగుకు సంబందించిన అంగీకార పత్రం తీసుకొని మాత్రమే నారు లేదా పంట సాగు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఆ గ్రామాల వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.



## బదీరుల విద్యార్థులకు టవల్స్ స్వీట్లు పంపిణీ

చీమకుర్తి,మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎస్.కె.ఆర్.బదురుల పాఠశాలలోని విద్యార్థులకు టవల్స్, స్వీట్స్ పంపిణీ చేశారు. మంగళవారం కీర్తిశేషులు నాగేళ్ల కోటమ్మ వర్ధంతిని ఆమె కుమారుడు రిటైర్డ్ కెనరా బ్యాంక్ మేనేజర్ ఎన్. సత్యం ధర్మపత్ని శ్రీదేవి మనుమడు నాగఫణిధర్ ధర్మపత్ని నాగశ్రీ వాసంతి చేతుల మీదగా బదిరుల విద్యార్థులకు టవల్స్, స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ ఈ సందర్భముగా ఎన్.సత్యం మాట్లాడుత మా అమ్మగారి పేరుమీద చెవిటి మూగ పిల్లలకి టవల్స్ పంపిణీ చేయడం నాకు చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆంజనేయరెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## కాపు భవనానికి భూమి పూజ చేసిన తేలప్రోలు



సంతమాగులూరు మేజర్ న్యూస్: మండలంలోని కొమ్మాలపాడు గ్రామంలో కాపు కమ్యూనిటీ భవనానికి సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తేలప్రోలు రమేష్‌బాబు మంగళవారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలో భాగంగా సి ఎస్ ఆర్ నిధులతో కాపు కమ్యూనిటీ భవనాన్ని నిర్మించనున్నట్టు ఆయన తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి ముఖ్యమంత్రిచంద్రబాబు సారధ్యంలోని కూటమి ప్రభుత్వానికి సాధ్యమని సూపర్ సిక్స్ పథకాల అమలులో ముందుకు దూసుకుపోతున్నామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి ముస్లిం మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి మోతాదు భాష అబ్దుల్ ఆఫీస్ జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు

## సబ్సిడీపై శనగ, మినుము విత్తనాలు పంపిణీ




సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం సబ్సిడీపై శనగ, మినుము విత్తనాలను సరఫరా చేస్తున్నట్టు రైతులు దీనిని సద్వినియోగపరుచుకోవాలని సంతనూతలపాడు మండల వ్యవసాయ అధికారిణి పి.పావని కోరారు. సంతనూతలపాడు మండలంలోని గురువారెడ్డి పాలెం, రుద్రవరం, గ్రామాలలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమాల్లో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారిణి పావని రైతులతో మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో రాయితీపై శనగలు, మినుములు ఇస్తున్నామని, కావలసిన రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కె.వి.సుబ్బారెడ్డి, గురవారెడ్డి పాలెం, రుద్రవరం గ్రామాల గ్రామ వ్యవసాయ సహాయకులు డి.సాయి కృష్ణ, వి.బాలసుబ్రమణ్యం, పశుసంవర్ధక సహాయకులు ఎస్.కె రెహానా, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి పట్నంలో బుధవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనట్లుపట్టణ ఏఈడిఏ సచ్చన్ కుమార్ తెలిపారు. ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంట వరకు 11కెవి పుచ్చలమెట్ట ఫీడర్ లైన్ మెయింటెనెన్స్, చెట్టు కొమ్మలు తొలగించుటకు, 11కేవీ లైన్ పరిధిలో ఉండే పుచ్చల మెట్ట, మోటుపల్లి రోడ్డు, శిద్దనగర్, సీఐ ఆఫీసు ఏరియా, శివాలయం రోడ్డు , మున్సిపల్ ఆఫీసు ఏరియాలకు విద్యుత్ సరఫరా నిలిపవేయబడునని ఎఈ తెలిపారు. దర్శి వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించగలరని ఎఈడిఏ సచ్చన్ కుమార్ తెలిపారు.

## ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఎంపీడీఓ




ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీడీఓ సురేష్ బాబు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆశ దే సందర్భంగా ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం, ఎంఎల్ హెచ్‌పిలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో పంచాయితీ వారితో కలిసి శానిటేషన్ చేయించుకోవాలని వివరించారు. వైద్యాధికారి అనిల్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఎక్కడెక్కడ అయితే నీళ్లు నిలబడి ఉం టాయో అక్కడ అబేట్ లేదా బ్లీచింగ్ పౌడర్ పంచాయితీ వారికి తెలియపరచి స్ప్రే చేయించాలని, ఎక్కడా విష జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్తలు వహించి ఇంటింటికి లార్వా సర్వే నిర్వహించాలని, సీజన్లో డయేరియా ప్రబలే అవకాశం ఉన్నందున పరిశుభ్రమైన నీరు అందించాలని క్లోరినేషన్ చేయించాలని వైద్యాధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి, సూపర్వైజర్లు, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు నిత్యవసరాలు పంపిణీ

పంగులూరు, మేజర్‌న్యూస్: మెంథా తుఫాను కారణంగా దెబ్బతిని ఇబ్బందుల్లో ఉన్న చేనేత కార్మికులను ఆదుకోవడం కోసం ప్రభుత్వం నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తుందని మండల తాసిల్దార్ పోపూరి సింగారావు అన్నారు. మండలంలోని కొండ మంజులూరు నందు ముంత తుఫాన్ కారణం వలన దెబ్బతిన్న 59 చేనేత కార్మికులకు ప్రభుత్వం వారు 50 కేజీలు బియ్యం కందిపప్పు కేజీ పామాయిల్ కేజీ, బంగాళాదుంపలు కేజీ, ఉల్లిపాయలు కేజీ నిత్యవసర సరుకులను తాసిల్దారు సింగారావు పంపిణీ చేశారు. ఈ పంపిణీకి తహసీల్దార్ పోపూరి సింగారావు, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్వేత, వీఆర్వో రవి, గ్రామ నాయకులు చింతల సహదేవుడు, రేషన్ డీలర్ సుబ్బారెడ్డి , సొసైటీ అధ్యక్షులు బత్తుల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## నగర పంచాయతీ స్టూడెంట్ వింగ్ జనరల్ సెక్రటరీగా డానియల్



పొదిలి, మేజర్‌న్యూస్:నగర పంచాయతీ స్టూడెంట్ వింగ్ కమిటీ విభాగం జనరల్ సెక్రటరీగా సిహెచ్.డానియల్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా తనకు పదవి వచ్చేందుకు సహకరించిన గిద్దలూరు మాజీ శాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అన్నా వెంకట రాంబాబు, వైకాపా నగర పంచాయతీ అధ్యక్షులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, మండల వాలంటీ అధ్యక్షుడు గొలమారి చెన్నారెడ్డి లకు సిహెచ్ డానియల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతా నికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## నల్లగుంట్ల, కొర్రపోలు గ్రామాలలో 'పొలం పిలుస్తోంది'

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాల మండలంలోని నల్లగుంట్ల, కొర్రపోలు గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమనికి సహాయ వ్యవసాయసంచాలకులు, యర్రగొండ పాలెం ఇ.వి.రమణ పాల్గొని రైతులకు కంది, మిరప పంటలలో యాజమాన్య పద్ధతులు గురించి అవగాహనా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్‌నాయక్ పాల్గొని రబీ కాలంలో సీడ్ ప్రొడక్షన్ కొరకు సాగు చేసే మొక్క జొన్న పంటను కంపెనీ వారి వద్ద నుండి అగ్రిమెంట్ తీసుకున్న తరువాత మాత్రమే సాగు చేసుకోవాలని రైతులకు తెలియజేసారు. ఈకార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సిహెచ్.మాధురి, శేఖర్ బాబు, పి.ఎ.సి.ఎస్.డైరెక్టర్, రైతులు పాల్గొన్నారు.

## మాక్ అసెంబ్లీకి మారెళ్ల విద్యార్థిని



దర్శి, మేజర్‌న్యూస్: రాజ్యాంగ దినోత్సవం నేపథ్యంలో నియోజకవర్గ స్థాయి వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు దర్శి జడ్పీ బాలికో న్నత పాఠశాలలో నిర్వహించారు. ఇందులో మారెళ్ళ జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ విద్యార్థిని కె.శ్రవణ్ సాయి ప్రతిభ చాటి విజేతగా నిలిసింది. ఈ నెల 24 నుంచి 26 వరకు రాజధాని అమరావతిలో సీఎం చంద్రబాబునాయుడు సమక్షంలో నిర్వహించే మాక్ అసెంబ్లీలో పాల్గొనేందుకు ఆమె అర్హత పొందినట్లు హెచ్ఎం కె శ్రీనివాసరావు ఎస్ఎంసి చైర్మన్ యల్లయ్య జి.కోటేశ్వరరావు, రామకృష్ణ జి.అనురాధ, ఉపాధ్యాయులు సిబ్బంది అభినందించారు.

## సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతి ద్వారా పంట సాగు




పంగులూరు, మేజర్‌న్యూస్:సమగ్ర ఎరువుల యాజమాన్యం పద్ధతులు ఉపయోగించి పంటలు సాగు చేయడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి అన్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం రామకూరు, నార్నెవారి పాలెం గ్రామాల్లో సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలు డి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ వరి నాటేముందు ఆకు చివరలు త్రుంచుట వలన తొలిదశలో వచ్చు పురుగులు నివారించ వచ్చునని అన్నారు. రామకురు గ్రామంలో రైతుల సాగుచేసిన వరి పొలాలను పరిశీలించి అక్కడక్కడ ఆకు చుట్టు పురుగు ఆశించి ఉన్నదని దీని నివారణకు క్లోరోపైరిఫాస్ లేదా ఎసిఫేట్ కార్టాప్ హైడ్రోక్లోరైడ్ అను మందులను అవసరాన్ని బట్టి తగు మోతాదులో ఉపయోగించి పురుగుని నివారించవచ్చని వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ సహాయకులు హరి, బీ.బీ .జాన్, రైతులు పాల్గొన్నారు.

# బండ్లమూడి గ్రామాన్ని కలెక్టర్, ఎస్పీ సందర్శించాలి





## దళితులపై దాడిన చేసిన అగ్రవర్ణాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

### రిమ్స్‌లో బాధితులను పరామర్శించిన సిపిఎం, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ, దళిత సంఘాలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : చీమకుర్తి మండలం బండ్లమూడి గ్రామంలో ఆధిపత్య కులానికి చెందిన ఒనిపెంట శ్రీనివాసులు రెడ్డి మరియు గోపిరెడ్డి బాల ఓబుల్‌రెడ్డి సమక్షంలో వారి అనుచరులు మూకుమ్మడిగా దళితులపై దాడి చేయడాన్ని ఖండిస్తున్నట్లు ఎస్ కె.మాబు సిపిఎం ప్రకాశం జిల్లా కార్యదర్శి తెలియజేశారు. మంగళవారం సిపిఎం బృందం ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బండ్లమూడి దళితులను పరామర్శించింది. వైద్యం పొందుతున్న బాధితులకు భరోసాగా సిపిఎం ఉంటుందని తెలిపారు. రిమ్స్ సూపర్నెంట్ డాక్టర్ ఎస్ మాణిక్యరావును కలసి మెరుగైన వైద్యం చేయాలని కోరారు. అనంతరం బండ్లమూడి గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాలను కలసి భరోసా ఇచ్చారు. గొర్రెలు మేసిన దళితుల పొలాన్ని పరిశీలించారు. దళితులపై దాడులు చేసే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, దళితులపై జరుగుతున్న అణచివేతల పట్ల మౌనం వహించడం కూడా నేరమేనని అన్నారు. అలాగే దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి, వెంటనే అరెస్టు చేసి, సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ బండ్లమూడి గ్రామాన్ని సందర్శించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. దళితుల భద్రతకు ప్రభుత్వం హామీ ఇవ్వాలని, గ్రామంలో శాంతి భద్రతలను పటిష్ఠం చేయాలని సిపిఎం ప్రకాశం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జీవీ కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి.రఘురామ్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి. బాలకోటయ్య, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బంకా సుబ్బారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు, సిపిఎం చీమకుర్తి మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం చీమకుర్తి మండల కార్యదర్శి కంకణాల వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వి మోజేష్, టి. రామారావు తదితరులు పాల్గొన్నారు.

### రిమ్స్‌లో బాధితులకు లిబరేషన్ కాంగ్రెస్ బృందం పరామర్శ

రిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాధితులను లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ ఒంగోలు నియోజకవర్గ కన్వీనర్ చీటితోటి శోభన్ బాబు పరామర్శించారు. దాడికి దారి తీసిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. అన్నీ విధాలుగా పార్టీ అండగా ఉంటుందని భరోసాను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నియోజకవర్గం కన్వీనర్ చీటితోటి శోభన్ బాబుతో పాటు ఒంగోలు మండల రూరల్ కో ఆర్డినేటర్ దేవరపల్లి రమేష్, దార చరణ్, కొత్తపట్నం మండల కోఆర్డినేటర్ జజ్జరా శ్రీనివాసులు, ఒంగోలు టౌన్ కన్వీనర్‌లు ఉన్నారు.



## విధి నిర్వహణలో మరణించిన కానిస్టేబుల్ల కుటుంబానికి ఆర్థిక చేయూత

ఒంగోలు, మేజర్‌న్యూస్: మరణించిన సహోద్యోగుల కుటుంబానికి పోలీస్ సిబ్బంది బాసటగా నిలవడం అభినందనీయమని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు అన్నారు. జిల్లా పోలీస్ శాఖలో స్పెషల్ పార్టీ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న దూదేకుల మాబు సుభానీ 2024 అక్టోబర్ 19న చీమకుర్తి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. తన కుటుంబానికి ఆర్థిక చేయూతగా 2020 బ్యాచ్‌కు చెందిన పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ, స్వాట్ టీమ్, పిఎస్‌వో, ఏఆర్ సిబ్బంది స్వచ్ఛందంగా సేకరించిన రూ.2,46,000ను మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మరణించిన కానిస్టేబుల్ల కుటుంబ సభ్యుల యోగక్షేమాలను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ వారికి అండగా నిలుస్తుందని, ఏవైనా సమస్యలు ఉన్నా నేరుగా తనను సంప్రదించవచ్చని తెలిపారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ చనిపోయిన పోలీసు సిబ్బంది కుటుంబాల సంక్షేమంకు అన్ని చర్యలు తీసుకొని వారికి అన్నీ విధాల అండగా ఉంటామని తెలిపారు. తమ సహోద్యోగులు విధి నిర్వహణలో మరణించిన కుటుంబానికి పోలీసు సిబ్బంది ఆర్థిక సహాయం అందించి అండగా నిలవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ కె. శ్రీనివాసరావు, ఆర్‌ఐలు రమణ రెడ్డి, సీతారామిరెడ్డి, డి.సురేష్, సిబ్బంది, మరణించిన సుభానీ తండ్రి దూదేకుల వల్లి, తమ్ముడు శేషావల్లి పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రామకూరు వాసి మృతి



పంగులూరు, మేజర్‌న్యూస్: ప్రమాదవశాత్తు నీళ్ల పైపు కరెంటు సర్వీస్ వైరుకు తగిలి షాక్ కొట్టి వ్యక్తి చనిపోయిన ఘటన మండలంలోని రామకూరులో జరిగింది. మృతుడు షేక్ మహమ్మద్ వలీ (37) రామకూరు గ్రామంలో బైక్ మెకానిక్‌గా పనిచేస్తూ ఉన్నారు. మంగళవారం ఉదయం 10:00 గంటల సమయంలో తన డాబా మీద ఉన్నటువంటి నీళ్ల పైపును క్రింద వేయటానికి డాబా ఎక్కి పైపు కింద వేయగా ప్రమాదవశాత్తు నీళ్ళ పైపు కరెంటు సర్వీస్ వైరుకు తగిలి షాక్ కొట్టి అక్కడికక్కడే మృతిచెందారు . మృతునికి భార్య జానబీ ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. అప్పటివరకు తమతో ఆనందంగా ఉన్న మహమ్మద్ వలీ విగతాజీవిగా పడి ఉండడంతో కుటుంబ సభ్యులు విలపించారు. జే పంగులూరు ఎస్సై వినోద్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అపరాల పంటలలో కలుపు యాజమాన్య పద్ధతులు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఆవులవారిపల్లి గ్రామాలలో మంగళవారం జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో క్షేత్ర పరిశీలన, రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వనమా రవికుమార్ రైతులతో మాట్లాడుతూ మంథా తుఫాను ప్రభావంతో అధిక వర్షాలకు లోనైన అపరాల పంట పొలాలలో తేమ శాతం ఎక్కువగా ఉండటం వలన మొక్కలు భూమిలో నుండి పోషకాలను సంగ్రహించే శక్తి కోల్పోయి పసుపు రంగులోకి మారి చనిపోయే అవకాశం ఉంది కాబట్టి మొక్కలకు పిచికారీ రూపంలో పోషకాలను అందించాలని తగు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, స్థానిక నాయకులు గంట శ్రీనివాసరెడ్డి, తాతిరెడ్డి వీరనారాయణరెడ్డి, కూడలి దశరథ, ఆవుల బాల కాశిరెడ్డి, వ్యవసాయ సహాయకులు కొండ నవ్య, రైతులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి



పంగులూరు, మేజర్‌న్యూస్: ఆశా వర్కర్లు గ్రామాల్లో కుష్టి వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కలిగించి, అప్రమత్తంగా ఉండేలా చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ శివ చెన్నయ్య అన్నారు. మండల కేంద్రం పంగులూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లు తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆశా వర్కర్లకు కుష్టురోగం కేసు గుర్తింపు సర్వే గురించి శిక్షణ ఇచ్చారు. ఈ సర్వే నవంబర్ 17వ తేదీ నుండి ప్రారంభమై రెండు వారాలపాటు కొనసాగుతుందని తెలిపారు. సర్వే నిర్వహించే సమయంలో ఇళ్లను గుర్తించడానికి ఉపయోగించే గుర్తుల విధానం, కుష్టురోగ లక్షణాల గురించి ఆశాలకు వివరించారు. అనుమానాస్పద కేసులు కనుగొన్నప్పుడు వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జె. పంగులూరులోని వైద్యాధికారికి తెలియజేయాలని సూచించారు. అలాగే, ప్రస్తుతం ఉన్న గర్భిణీ స్త్రీలపై ఆశాలు క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని, అన్ని గర్భసమ్బంధ సేవలు మరియు టి.డి. ఇంజెక్షన్లు సమయానికి అందించబడేలా చూడాలని సూచించారు. ముఖ్యంగా, వచ్చే ఒక నెలలో ప్రసవం కావలసిన గర్భిణీలను ప్రత్యేకంగా సందర్శించి, వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జె. పంగులూరు లేదా సమీపంలోని ఆసుపత్రికి వెళ్లేలా ప్రోత్సహించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న గర్భిణీ కేసుల నమోదు, పిల్లలకు ఇంకా చేయాల్సిన టీకాలు, జరుగుతున్న ఎన్‌సీడీసీడీ సర్వే తదితర విషయాలు చర్చించారు. ఈ సమావేశంలో డా. కె. శివ చెన్నయ్య, కుష్టురోగ కార్యక్రమ అధికారి ప్రదీప్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భారతి, హెల్త్ సూపర్వైజర్లు భానుమతి, ఆశాలు, ఏ.ఎన్.ఎమ్‌లు, ఎం.ఎల్.హెచ్.పీలు పాల్గొన్నారు.

# వదంతులు నమ్మొద్దు

## బండ్లమూడిలో కులాల మధ్య వివాదం కాదు వ్యక్తుల మధ్య ఘర్షణ మాత్రమే

### ఒంగోలు డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : బండ్లమూడిలో కులాల మధ్య వివాదం కాదు, వ్యక్తుల మధ్య ఘర్షణ మాత్రమే అని ఒంగోలు డీఎస్పీ ఆర్. శ్రీనివాసరావు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. నవంబర్ 3వ తేదీకి ముందు చీమకుర్తి మండలం, బండ్లమూడి గ్రామానికి చెందిన సిరిగిరి సుబ్బారెడ్డి అనే వ్యక్తి గొర్రెలు అదే గ్రామానికి చెందిన ఎస్సీ మాదిగ వర్గానికి చెందిన కంట్లం యేసుదాసు సరుగుడు మొక్కల పొలంలోకి వెళ్లి మొక్కలను నాశనం చేశాయి. ఈ విషయంపై నవంబర్ 3వ తేదీ ఉదయం 7 గంటల సమయంలో యేసుదాసు తన భార్యతో కలిసి సిరిగిరి సుబ్బారెడ్డి ఇంటికి వెళ్లి ఈ విషయం గురించి అడగగా, అతను సరైన సమాధానం చెప్పలేదు. తరువాత అదే రోజు ఉదయం 10.30 గంటల సమయంలో యేసుదాసు, అతని బంధువులు బండ్లమూడి గ్రామ బస్‌స్టాండ్ కేంద్రానికి వెళ్లి రెడ్డి వర్గానికి చెందిన వ్యక్తులపై గొడవకు దిగారు. ఈ సందర్భంలో ఒబులరెడ్డి అనే వ్యక్తి రెండు వర్గాల మధ్య సమన్వయం చేయడానికి ప్రయత్నించగా, కంట్లం కోటయ్య ఓబులరెడ్డి పై కర్రతో దాడి చేశారు. దీంతో ఇరువర్గాలు ఒకరినొకరు చేతులు, కర్రలతో కొట్టుకోవడంతో ఇరువైపులా పలువురికి రక్త గాయాలు అయ్యాయి. సంఘటన స్థలం ఎస్సీ కాలనీ నుండి సుమారు 2 కిలోమీటర్ల దూరంలో ఉంది. గాయపడిన వారిని ఒంగోలు జీజీహెచ్ చీమకుర్తి సీహెచ్‌సీ ఆసుపత్రులకు తరలించారు. హాస్పిటల్ నుండి వచ్చిన స్టేట్మెంట్ ప్రకారం చీమకుర్తి పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులు నమోదు చేశారు. చీమకుర్తి మండలం బండ్లమూడి గ్రామంలో జరిగిన గొడవ విషయమై పోలీసులు వివరాలు వెల్లడించారు. ఈ గొడవ గొర్రెల వివాదం దగ్గర మొదలైనంది. ఇద్దరు వ్యక్తుల మధ్య వ్యక్తిగత కారణాలతో మాత్రమే జరిగిందని, రెండు కులాల మధ్య వివాదం కాదు.రెండు కేసులు విచారణలో ఉన్నవి. ప్రజలు ఎటువంటి వదంతులు లేదా తప్పుడు సమాచారాన్ని నమ్మరాదని, సామాజిక మాధ్యమాల్లో వస్తున్న ఫేక్ న్యూస్‌కి లోనుకావద్దని పోలీసులు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా సాధారణంగా ఉందని తెలిపారు. సంఘటనకు సంబంధించి ఏదైనా సమాచారం సంబంధిత అధికారుల వద్ద నుండి ధ్రువీకరించుకోవచ్చు. చీమకుర్తి సీఐ గారి ఆధ్వర్యంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేసి, గ్రామంలో శాంతి భద్రతలను కట్టుదిట్టం చేశామని, ఏవైనా సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా పహారా నిర్వహిస్తున్నారు. తప్పుదారి పట్టించే సమాచారం, వదంతులు లేదా కుల విభేదాలు రేకెత్తించే పోస్టులు సోషల్ మీడియాలో ప్రచారం చేసే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఒంగోలు డీఎస్పీ ఆర్. శ్రీనివాసరావు హెచ్చరించారు.

# ప్రజా భద్రత ప్రమాణాలు పాటించుకుంటే కఠిన చర్యలు: ఎస్పీ




సూర్యప్రతినిధి బాపట్ల

నిబంధనలకు విరుద్ధంగా ప్రవేట్ బస్సులను నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రజల భద్రతే మా ధ్యేయమని బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్ తెలిపారు. మంగళవారం జిల్లా వ్యాప్తంగా ప్రధాన రహదారులలో ప్రైవేట్ వాహనాలు మరియు అద్దె వాహనాలను తనిఖీ చేసి వాటి పత్రాలను తనిఖీ చేసి అవి నడుపుతున్న డ్రైవర్లకు బాపట్ల జిల్లా పోలీసు అధికారులు పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్ ఐపీఎస్ గారు మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో ప్రధానంగా జాతీయ రహదారులు %చీఎ16, ౘాఎ%-216 అనే రహదారులు ఉన్నవని, ఈ రహదారుల ద్వారా అనేకమంది ప్రతిరోజు సుదూర ప్రాంతాలైన హైదరాబాద్, బెంగళూరు, వైజాగ్ లకు ప్రయాణం చేస్తుంటారని ఈ ప్రయాణంలో ఎక్కువ భాగం ప్రవేట్ బస్సులు మరియు అద్దె బస్సులేనని ఇటీవల చోటు చేసుకున్న కొన్ని సంఘటనల నేపథ్యంలో.., ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా జిల్లాలోని పోలీసు అధికారులు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అధికారులతో కలిసి సంయుక్తంగా బస్సులు తనిఖీ చేయడం జరుగుతుందని. ఈ బస్సులు తనిఖీ చేసే సమయంలో బస్సులను రోడ్డు పక్కన సురక్షితమైన ప్రదేశంలో నిలిపి బస్సు డ్రైవర్ కు ఆల్కహాల్ పరీక్ష నిర్వహించడం, బస్సు యొక్క పర్మిషన్, ఫిట్ నెస్, డ్రైవర్ యొక్క లైసెన్స్ సంబంధిత ధ్రువీకరణ పత్రాలను పరిశీలించటం జరిగిందని,ఒకవేళ ప్రమాదం జరిగితే ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటానికి అవకాశాలు ఉన్నాయో పరిశీలించటం, ఏమైనా ప్రమాదానికి అవకాశం ఉన్న వస్తువులు ఉన్నాయో చూడటం, ప్రమాదం జరిగినప్పుడు ఏ విధంగా స్పందించాలో డ్రైవర్లకు, సిబ్బందికి, అదేవిధంగా ప్రయాణికులకు కూడా వివరిస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు చేయటం వలన ప్రయాణికులకు కూడా అవగాహన పెరుగుతుందని డ్రైవర్లు సిబ్బంది కూడా క్రమశిక్షణతో మెలుగుతారని ఇలాంటి కార్యక్రమాలు ఇకముందు కూడా జరుగుతాయని ప్రయాణికులకి మెరుగైన సేవలందించటమే బాపట్ల పోలీస్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు.జిల్లా ఎస్పీ ప్రయాణికులను ఉద్దేశించి మాట్లాడుతూ.., ప్రయాణికులు నగదును చెల్లించి ప్రయాణం చేసేటప్పుడు సౌకర్యంతో పాటుగా రక్షణ పరమైన సౌకర్యాలు కూడా పొందే హక్కు ఉందని ప్రయాణికులు కూడా బస్సు ఎక్కేటప్పుడు అత్యవసర ద్వారం ఎక్కడుంది?, ఎటువంటి జాగ్రత్తలు ఈ బస్సు వారు తీసుకుంటున్నారు?, డ్రైవర్ మరియు ఆ బస్సు సిబ్బంది కండిషన్ ఎలా ఉంది కూడా గమనిస్తూ ఉండాలని, ఏదైనా భద్రతాపరమైన లోపం ఉన్న డ్రైవర్ మరియు సిబ్బంది భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించిన, ఆల్కహాల్ సేవించారని అనుమానంగా ఉన్న వెంటనే 112 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలిపారు.



## హెవీ వెహికల్స్‌లు తనిఖీలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: మద్దిపాడు మండలంలోని మద్దిపాడు గ్రామం వద్ద గల కొష్టాలు సెంటర్లో ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.శ్రీకాంత్ బాబు ఆధ్వర్యంలో పిఎస్ఐ గౌరి ప్రియా, ఏఎస్ఐ ప్రసాదు, సిబ్బంది ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులలో, హెవీ గూడ్స్ వెహికల్స్ నందు సేఫ్టీ మెజర్స్‌ని స్పెషల్ డ్రైవ్ కింద మధ్యాహ్నం రెండు గంటల నుంచి తనిఖీలు చేయడం ప్రారంభించినారు. ఈ సమయం వరకు వైలెటర్స్ మీద ఆరు కేసులు బుక్ చేయడమైనది. ఈ తనిఖీలు అర్ధరాత్రి వరకు కొనసాగుతాయని ఎన్.శ్రీకాంత్ బాబు ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

## అర్హులైన వారికి ఇంటి స్థలాల పట్టాలు ఇవ్వాలి



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: పెద్దారవీడు గ్రామంలోని రైతులు, వ్యవసాయ కూలీలు, దళితులు, బలహీన వర్గాలలోని అర్హులైన వారికి ఇంటి స్థలాల పట్టాలు వెంటనే ఇవ్వాలి. అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ బల్ల దిలీప్ కుమార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. పెద్దారవీడు మండల కేంద్రంలో అనేక సంవత్సరం నుంచి ఇంటి స్థలాలు ఏ ప్రభుత్వం వచ్చినా కూడా ఇవ్వకపోవడం వల్ల గ్రామంలో అనేకమంది ఇంటి స్థలాలు లేని వారు ఉన్నారు అన్నారు. కుటుంబాలు పెరిగి, వివాహాలు జరిగి ఒకే ఇంటిలో మూడు నాలుగు కుటుంబాలు నివాసం ఉంటున్నారని, ఇరుకు గదుల్లో తీవ్రంగా మగ్గుతూ నివసిస్తున్నారని అన్నారు. పెద్దారవీడు గ్రామ సమీపం లోని పుచ్చకాయల బోడు వద్ద ప్రభుత్వ స్థలం ఉందని సదరు స్థలంలో అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. అర్జీ అందజేసిన వారిలో రైతు సంఘం జిల్లా నాయకులు దగ్గుపాటి సోమయ్య, పెద్దారవీడు రైతు సంఘం నాయకులు మూడమంచు సుబ్బయ్య, దొడ్డ సుబ్బారెడ్డి, దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి, బాబు తదితరులు ఉన్నారు.

## ఎడ్లూరుపాడు గ్రామంలో పొలం పిలుస్తుంది



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: రైతు సేవా కేంద్రం ద్వారా 30 టన్నుల యూరియా, 24 టన్నుల కాంప్లెక్స్ 2020 రైతులకు ఇవ్వడం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి ఐ.కాశీ విశ్వనాథ తెలిపారు. మంగళ వారం మండల పరిధిలోని ఎడ్లూరిపాడు గ్రామంలో పొలంపిస్తుంది కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతుల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ శాఖ సహకారంతో మన్నానికి అలర్ట్ మెంట్ ఇవ్వడం జరిగి ందని కావలసిన రైతులు యూరియా రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉందని వాటిని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. కార్య క్రమ ంలో వ్యవసాయ సహాయకులు శ్రీనివాసులుతో పాటు రైతులు పాల్గొన్నారు.

## భైరవకోనలో కార్తీకపౌర్ణమి ఏర్పాట్లు పూర్తి





సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో కార్తీకపౌర్ణమిని పురస్కరించుకుని గురువారం భైరవకోన వచ్చు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్నివసతులు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి డి.వంశీకృష్ణారెడ్డి, దేవస్థానం నిర్వాహకు లు (ఛైర్మన్)ముప్పాళ్ల శ్యామసుం దరరాజు తెలిపారు. కార్తీకపౌర్ణమి సందర్భంగా దేవస్థానం పరిసరాలను ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా దేవాదాయశాఖ అధికారి పానకాలరావు, ఈఓ వంశీకృష్ణారెడ్డి,ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, స్థానిక యస్ఐ వెంకటేశ్వర నాయక్, ముప్పాళ్ల శ్యామసుందరరాజు, జి.వెంకట రామరాజు, సొసైటీ ఛైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, తదితరులు జలపాతం వద్ద పరిస్థితిని పరిశీలించి ప్రజలకు భక్తులకు ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించినట్లు అదేవిధంగా దేవస్థానం అమ్మవారు స్వామివార్ల దర్శనానికి ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు వాహనాల పార్కింగ్ ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఇఓ వంశీకృష్ణారెడ్డి తెలిపారు.

## చెకుముకి పోటీలు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిస్తాయి



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు నారాయణ రెడ్డి, రామిరెడ్డి పాల్గొని ప్రశ్నా పత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 36 సంవత్సరాలుగా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని, ప్రశ్నించే తత్వాన్ని, సృజనాత్మకతను పెంపొందించడానికి జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషిని వారు అభినందించారు.జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని, కూల్ డ్రింక్స్ త్రాగవద్దని, సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. కనిగిరి మండలంలోని 20 ప్రభుత్వ, 9 ప్రైవేటు పాఠశాలలకు చెందిన 8,9,10 విద్యార్థులు 70 మంది పాల్గొన్నారు. ప్రభుత్వ రంగంలో ఏపి మోడల్ స్కూల్ ,ప్రైవేట్ రంగంలో గోమతి హైస్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు. విజేతలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమణారెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్,పిల్లి గిరిజ, కనిగిరి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మేడం కోటిరెడ్డి, కలాం షరీఫ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్‌గా చివ్వాకుల

బాపట్ల, మేజర్‌న్యూస్: స్టేట్ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ గా శివాకుల దుర్గాప్రసాద్ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ పదవిలో నన్ను నియమిస్తూ అధిష్టానం తీసుకున్న నిర్ణయాన్ని సంతోషం వ్యక్తపరిచారు ప్రత్యేకంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకి, మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అందరికీ న్యాయం చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.



## ఉమ్మడి ప్రకాశం జిల్లాకు వాతావరణ శాఖ భారీ వర్ష సూచన హెచ్చరికలు

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: కోస్తా తీరానికి ఆనుకుని పశ్చిమమధ్య బంగాళాఖాతంలో సముద్ర మట్టానికి సగటున 0.9 కి.మీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు.బుధవారం పత్రిక ప్రకటనను విడుదల చేశారు. కోనసీమ, కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, కడప, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు,మిగతా జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. ఎల్లుండి నెల్లూరు, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మంగళవారం సాయంత్రం 5 గంటలకు బాపట్లలో 61.5 మిమీ, నంద్యాల(జి) నందికొట్కూరులో 51.7మిమీ, బొల్లవరంలో 43.5మిమీ చొప్పున వర్షపాతం నమోదైందన్నారు.

## అంగవైకల్యం అరికట్టేందుకు కుష్టు వ్యాధిగ్రస్తుల్ని గుర్తించాలి

అద్దంకి, మేజర్‌న్యూస్: డాక్టర్ సాధిక్ అహ్మద్ కుష్టును నిర్లక్ష్యం చేసినట్లయితే అంగవైకల్యానికి దారి తీసే ప్రమాదం ఉందని జిల్లా న్యూక్లియస్ వైద్యాధికారి డాక్టర్ సాధిక్ అహ్మద్ అన్నారు. క్షేత్రస్థాయిలో జరిగే సర్వేలలో సిబ్బంది పూర్తిస్థాయి.జాగ్రత్తలు పాటించాలన్నారు. మండలంలోని మాదేపల్లి, గాజులపాలెం, కాకానిపాలెం, కో-లొకేటెడ్ఏపీహెచ్ సీ పరిధిలోని వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. మోదేపల్లి వైద్యాధికారి డాక్టర్ శ్రీహర్ష అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ సాధిక్ అహ్మద్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 32 మంది పీడితుల్ని గుర్తించామని, ఇంకా కొత్తగా ఎవరైనా కుష్టు వ్యాధి లక్షణాలతో బాధపడుతున్నట్లయితే గుర్తించి వివరాలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యు హెచ్ వో) కన్సల్టెంట్ డాక్టర్ ప్రియదర్శిని మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సరైన సమాచారం ఇవ్వగలిగితేనే పీడితులకు సరైన న్యాయం చేసినట్లవుతుం దన్నారు. వైద్యాధికారులు డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ జయసింహ, డాక్టర్ హేమ మాధురి, డాక్టర్ జగదీష్, ఉపపారామెడికల్ అధికారి నరిశెట్టి శ్రీనివాస రావు, అద్దంకి నాగేశ్వరరావు, నాగమోహన్ పాల్గొన్నారు.